SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 223

విజయవాడ, శనివారం 16 . 11 . 1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	రయిలుద్వారా రు. పై.
1 సంవత్సరము	62-00	44-00
6 నెలలు	31-00	22-00
3 నెలలు	15-50	11-00
1 నెల	5-25	3-75

ప్రముఖ దినపత్రిక ధారవి చదవండి

1969-70లో కేంద్రం చేరాష్ట్రాలకు అదనంగా రు 91 కోట్లు పంపిణీ

5వ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సు: ఆంధ్రకు మరో 7½ కోట్లు లభ్యం

వనర్లనుబట్టి రాష్ట్ర ప్రణాళికల పరిమితి నిర్ణయం : లోటుదారీ ద్రవ్య విధానం తగదని సూచన

ప్రభుత్వ నిర్ణయాలతో పార్లమెంటుకు నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, నవంబర్ 15: 5వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ప్రకారం, 1969-70 సంవత్సరంలో కేంద్రంనుంచి రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీలలో వాటా రూపంలోను, గ్రాంట్లు రూపంలోను ఇప్పటి కన్నా అదనంగా రు. 90.93 కోట్లు లభిస్తుంది.

కమిషన్ తాత్కాలిక నివేదికను దీనిపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభకు సమర్పించారు.

ఈ సిఫార్సుల ప్రకారం 69-70 లో ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రు. 7.55 కోట్లు మొత్తం లభిస్తుంది.

వర్తమాన సంవత్సరంలో 17 రాష్ట్రాలకు కేంద్రం రు 581.35 కోట్లు మొత్తం పంపిణీ చేస్తోంది. 1969—70 లో యీ మొత్తాన్ని రు 672.28 కోట్లకు పెంచాలని ఫైనాన్స్ కమిషన్ తాత్కాలికంగా సిఫార్సు చేసింది. ఈ పెరిగిన మొత్తం రు 90.93 కోట్లలోను పన్నులు, డ్యూటీల క్రింద మొత్తం రు.55 కోట్లు, గ్రాంటుక్రింద మొత్తం రు. 36 కోట్లు.

ఖరారు నివేదికలో చేసే సిఫార్సుల ప్రాతిపదికగా యీ మొత్తాలను తిరిగి సర్దుబాటు చేస్తారు. 1969—74 సంవత్సరాలకు సంబంధించి కమీషన్ ఖరారు నివేదికను 1969 జూలైలో సమర్పించవచ్చు. ఈ ఫైనాన్స్ కమిషన్‌కు శ్రీ మహావీరత్యాగి అధ్యక్షుడు.

రాష్ట్రాలకు అదనంగా లభ్యమయ్యే మొత్తం

పన్నులు, డ్యూటీలు, గ్రాంట్లురూపంలో రాష్ట్రాలకు యీ దిగువ పేర్కొన్నమొత్తాలు 69—70లో అదనంగా లభిస్తాయి. దీని వల్ల హర్యానాకు రు 0.97 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రు 12.51 కోట్లు, మధ్య ప్రదేశ్‌కు రు 10.52 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌కు రు 8.25 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రు 7.55 కోట్లు, బీహార్‌కు రు 7.62 కోట్లు, లస్సాయికు రు 4.99 కోట్లు, గుజరాత్‌కు రు. 2.292 కోట్లు, జమ్మూ కాశ్మీర్‌కు రు. 6.4 కోట్లు, కేరళకు రు. 2.21 కోట్లు, మద్రాసుకు రు 4.27 కోట్లు, మహారాష్ట్రకు రు. 6.33 కోట్లు, మైసూరుకు రు 2.84 కోట్లు, నాగాలాండ్‌కు రు 4.43 కోట్లు, ఒరిస్సాకు రు 2.53 కోట్లు, పంజాబ్‌కు రు 1.48 కోట్లు, రాజస్థాన్‌కు రు 5.45 కోట్లు.

పన్నులు, డ్యూటీల క్రింద 69—70లో రాష్ట్రాలకు యీ దిగువ విధంగా మొత్తాలు లభిస్తాయి.

1968—69లోని ఆదాయానికి ఖర్చుకు సంబంధించి ప్రతి సందర్భంలోనూ ఐదు

మిగతా 2 వ పేజీలో

జూనియర్ కాలేజీలు

తెలుగే బోధనా భాషగా ప్రారంభం

అనంతపురం, నవంబర్ 15: వచ్చే సంవత్సరం రాష్ట్రంలో ప్రారంభం కానున్న జూనియర్ కళాశాలలలో తెలుగు బోధనా భాషగా ఉంటుందని విద్యామంత్రి శ్రీ పి వి నరసింహారావు పేర్కొన్నారు.

జూనియర్ కళాశాలలు దశలవారీగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసు

రమేష్‌పాయ్ సే పిటిషన్ హైకోర్టుచే త్రోసివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 15 : ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసు చేయడాన్ని నిషేధిస్తూ జారీచేసిన జి. వోను అమలు చేయవలసిందిగా కోరుతూ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ పాయ్ దాఖలు చేసుకొన్న పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సాంబశివరావు నేడు త్రోసివేశారు.

ప్రభుత్వం ఉత్తర్వు నవంబరు మొదటి తేదీనుంచి అమలులోకి వచ్చిందని, ఈ పథకంపై తగు మొత్తం వ్యయపరచడం జరిగి ఉంటుందనీ దానిని ఇప్పుడు ఆపుదల చేయరాదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

వెనుకటి హైదరాబాదు రాష్ట్రంలో సర్వీసులో చేరిన కొద్దిమంది డాక్టర్ల కోసం యీ నిబంధనలను కోరినా, రాష్ట్రంలో వైద్య పరిపాలనా యంత్రాంగానికి దానివల్ల యిబ్బంది కలుగుతుందన్నారు.

డాక్టర్లకు ప్రత్యేక వేతనం యిచ్చే పథకం కిందకు అనేక మంది ప్రభుత్వ డాక్టర్లు వస్తారన్నారు. ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసును నిషేధించే నిర్ణయంవల్ల ప్రభుత్వ డాక్టర్ల రెండు సంఘాలు హర్షం వెలిబుచ్చాయి.

జి. వో విలువ రిట్‌పిటిషన్‌తో తేలుతుందన్నారు.

ఇంద్రప్రస్థ సంఘటనలపై న్యాయ విచారణ ప్రసక్తి లేదు

లోక్‌సభలో శ్రీ చవాన్ స్పష్టీకరణ : మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు లేవని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 15

సెప్టెంబరు 19 న జరిగిన ఇంద్రప్రస్థ సంఘటనలపై న్యాయ విచారణ జరుపాలన్న అభ్యర్థనలను దేశీయాంగ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు లోక్‌సభలో త్రోసిపుచ్చారు.

ఇంకా న్యాయ విచారణ జరుపడంవల్ల ప్రయోజనం ఏమీ ఉండదన్న అభిప్రాయాన్ని శ్రీ చవాన్ గట్టిగా వ్యక్తపరచారు. దేశీయాంగ మంత్రిని అంగీకరింపచేయడానికి ప్రతిపక్షాలవారు ప్రశ్నోత్తరాల సమయంలో గంటసేపు ప్రయత్నించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా పటాన్ కోటలో పోలీసు కాల్పుల విషయంలో కూడా న్యాయ విచారణ జరపడం ఆవసరమని ప్రభుత్వం భావించడం లేదని సభవారికి శ్రీ చవాన్ చెప్పారు.

దేశీయాంగ మంత్రి గట్టి వైఖరిని అవలంబించారని తెలుసుకుని పార్లమెంటరీ సంఘం దర్యాప్తుకు ఉత్తర్వు చేయవలసిందిగా సభాపతిని ప్రతిపక్షాలవారు కోరారు. తమకు అలాంటి అధికారాలు ఉన్నాయా అన్న సంశయాన్ని సభాపతి వ్యక్తపరిచారు. దాని విషయం మీకు ఎక్కువగా సర్దుచెప్పడానికి మేము సంసిద్ధులంగా ఉన్నామని శ్రీ నాథ్‌పాయ్ సభాపతికి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెవలన సమస్యాత్మకమైన పరిస్థితులలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు తెన్నుల వల్ల కేంద్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు ఉన్న పదతులు పూర్తిగా అబద్ధమని శ్రీ డి. సి. శర్మకు శ్రీ చవాన్ బదులు యిచ్చారు.

1966 నవంబరు 7వ తేదీన జరిగిన సాధుల ఆందోళన నాటి దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందాకు ఇచ్చిన సలహా ప్రతిపక్షాలు దేశీయాంగ మంత్రి ఉద్యానవనాన్ని చేపించడానికి ఇంద్రప్రస్థ సంఘటనలను వినియోగిస్తున్నారు అని శ్రీ శర్మ ప్రశ్నించారు.

సమ్మెకు సంబంధించిన అన్ని సమస్యలను మంత్రివర్గం సమగ్రంగా, మంత్రివర్గ వివిధ స్థాయిలలో చర్చించిందని సరియైన నిర్ణయాలు తీసుకున్నదని శ్రీ చవాన్ చెప్పారు.

గాటిన్ అమెరికా దేశాల పర్యటనలో తిరిగి వచ్చిన తరువాత ప్రధాని తాను లేనప్పుడు పరిస్థితిని అవకతవకగా నిర్వహించారని అనుమానిస్తున్న ఉప ప్రధానికి, దేశీయాంగ మంత్రికి ఆమె వ్యక్తపరచారు అని నిజమేనా అని శ్రీ ఎం. గుప్తా అడిగారు.

లేదు అని చవాన్ ప్రత్యుత్తరం విచ్చారు. అది కేవలం ఊహాగానం అన్నారు. సరికాని వార్తలను వార్తా పత్రికలు అనేక పర్యాయాలు ప్రకటించాయి. ప్రధాని ఖండిస్తూ ప్రకటన చేశారని కూడా ఆయన అన్నారు.

ఈ స్థితిలోనయినా ప్రభుత్వోద్యోగుల సమ్మె పట్ల వ్యవహరించిన తీరులో తాము విభేదిస్తున్నట్టు అంగీకరించవలసిందిగా దేశీయాంగ మంత్రిని శ్రీ పి. కె. వాసుదేవ్ నాయర్ కోరారు.

ఇంద్రప్రస్థలోని పోలీసు చర్య కేవలం ఒక్క సంఘటన మాత్రమేకాదు. ఎక్కడ ప్రజాపోరాటం ఉన్నా అక్కడ పోలీసులు ఆవిధంగానే ప్రవర్తిస్తున్నారన్నారు.

శ్రీ నాయర్ కోర్కెను తాము అంగీ

మిగతా 4వ పేజీలో

హైదరాబాదులో హీరో ఫ్యాక్టరీ

5½ కోట్ల పెట్టుబడితో తూర్పు జర్మనీ సహకారంతో త్వరలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్, 15: ఐదున్నర కోట్ల రూపాయల ఖర్చుతో ప్రైవేటు రంగంలో హైదరాబాదులో బ్యాట్రీల ఉత్పత్తి కర్మాగారం ఒకటి త్వరలో నెలకొల్పబడగలదు

ఈ కర్మాగారానికి తూర్పుజర్మనీ సహకారం లభిస్తుంది. ఏడాదికి 10 వేల బ్యాట్రీలు ఇక్కడ ఉత్పత్తి కాగలవని అంచనా.

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ అయ్యద్ అబిద్ హుస్సేన్ నేడు యీ విషయాలను ఆంధ్రపత్రికి ప్రతినిధికి తెలియజేస్తూ, కేంద్ర వ్యవసాయశాఖ, పరిశ్రమల శాఖ ఈ పరిశ్రమకు అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించి సాంకేతిక సంబంధమైన అభ్యంతరాన్ని తెల్పినవని చెప్పారు.

ఇందుకు అవసరమయ్యే విదేశీ ఎగుమతులు దిగుమతి, వాటిపైన వ్యయం అయ్యే విదేశీ మారకద్రవ్యానికి సంబంధించి కేంద్ర ఆర్థిక

(మిగతా 2 వ పేజీలో)



గంగానదీ దృశ్యం: అదిలో 7 లోని వ్యోమగాములు తమ 8 వ భూ పరిభ్రమణంలో హిందూమహాసముద్రాలు తూర్పుదిక్కుగా 126 నాటికల్ మైళ్ల ఎత్తునుంచి తీసిన ఛాయాచిత్రం (నాటికల్ మైలు అనగా 6080 అడుగులని అంచనా)

"సాంఘికపురోగతి, ఆర్థికాభివృద్ధిసాధనకు రాజ్యాంగబద్ధమైన పాలన అవసరం"

గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ఉద్ఘాటన

మధ్యంతరపు ఎన్నికలు జరిగే నాలుగు రాష్ట్రాలలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడగలవని జాకిర్ హుస్సేన్ ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబర్ 15.

కొన్ని రాష్ట్రాల భగ్నమైన రాజ్యాంగ వ్యవస్థ త్వరలోనే పునరుద్ధరింపబడగలదనీ, మధ్యంతర ఎన్నికల మూలంగా సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడగలవనీ తాను ఆశిస్తున్నట్లు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

గవర్నర్ల రెండురోజుల సమావేశానికి రాష్ట్రపతి నేడిక్కడ ప్రారంభోపన్యాసం జరిపారు.

బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరుగనున్న ఎన్నికలను గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ పాలనా పురోగతి, ఆర్థికాభివృద్ధి లేదా ఆధునికీకరణ పథకాలు అమలు జరపడం, ఇరుపక్షాలవారు అంగీకరించి ఆమోదించిన సూత్రాలు ఆధారంగా ఆర్థిక నిర్మాణానికి గట్టి ప్రయత్నాలలో కూడా రాష్ట్రప్రభుత్వాలు అమలు జరపడం, ఇరువురు సమాజవాదుల స్థానంలో సంయుక్తప్రభుత్వాలు ఏర్పడడం వల్ల సమాజవాదుల సేకరణ కృషి జరగకపోవచ్చునని అనుమానించారు.

అంతర్రాష్ట్రీయ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ ఉత్తర వియత్నాంపై బాంబింగ్ నిలుపుదల జరగడం హర్షదాయకమన్నారు. ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీలు పారిస్ సదస్సులో పాల్గొనడం ఇరువురికీ ఆనందకరమైన విషయమనీ అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రాల గవర్నర్లతో పాటు, ప్రధాని మంత్రి, దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్, రక్షణ మంత్రి కూడా పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు: నేను నిరాడంబరుడు రాష్ట్రపతిగా నేను నిరంతరమైన, సుస్థిరమైన రాజకీయ కార్యకలాపాలు జరిగాయి. పొరుగు రాష్ట్రాలలో ప్రభుత్వాల మార్పిడి జరిగిన సంగతి గురించి, రాష్ట్రపతిపాలన విధించడానికి దారి తీసిన సంగతి గురించి మీకు నేను వేరే చెప్పనవసరం లేదు. ఈ కాలం మీకు తెలాగడ్డ కాలమని నాకు తెలుసు. మీ రాష్ట్రాలలో కొన్ని సందర్భాలలో రాజ్యాంగ అధికారులుగా మీ మీ పనులను నిర్వహిస్తూనే కొన్ని సందర్భాలలో నేరుగా రాష్ట్రపతికి, పార్లమెంటుకు జవాబుదారీ అయిన పరిపాలనలోని లోపాలు ముఖ్య సంబంధాలు ఇతోధికంగా సమస్యాత్మకమైనవి అయినవి అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రాల గవర్నర్లతో పాటు, ప్రధాని మంత్రి, దేశ ప్రధాని, దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌లతో సీనియర్ మంత్రులు కూడా పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు: నేను నిరాడంబరుడు రాష్ట్రపతిగా నేను నిరంతరమైన, సుస్థిరమైన రాజకీయ కార్యకలాపాలు జరిగాయి. పొరుగు రాష్ట్రాలలో ప్రభుత్వాల మార్పిడి జరిగిన సంగతి గురించి, రాష్ట్రపతిపాలన విధించడానికి దారి తీసిన సంగతి గురించి మీకు నేను వేరే చెప్పనవసరం లేదు. ఈ కాలం మీకు తెలాగడ్డ కాలమని నాకు తెలుసు. మీ రాష్ట్రాలలో కొన్ని సందర్భాలలో రాజ్యాంగ అధికారులుగా మీ మీ పనులను నిర్వహిస్తూనే కొన్ని సందర్భాలలో నేరుగా రాష్ట్రపతికి, పార్లమెంటుకు జవాబుదారీ అయిన పరిపాల

మిగతా 4 వ పేజీలో

శ్రీకాకుళం జిల్లాకు 50 లక్షలు మంజూరు

తుఫాన్ తాకిడి ప్రాంతాలకు సత్వర సహాయం: రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 15:

తుఫాన్ తాకిడికి గురయిన శ్రీకాకుళం జిల్లాలో సత్వర సహాయం కోసం 50 లక్షలు విడుదల చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఎనిమిది గంటలకు పైగా జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహించారు.

గుడిసెలు, గృహాలు పునర్నిర్మాణానికి, కొబ్బరి తోటలు యజమానులకు జీడిగింజలు సంపత్తికి, తదితర సహాయ కార్యక్రమాలకు మంజూరైన ఈ మొత్తాన్ని వినియోగిస్తారని అధికార ప్రతినిధి చెప్పారు.

18వ తేదీన జరిగే సమావేశములో పరిస్థితిని మంత్రివర్గం చర్చిస్తుందన్నారు.

శ్రీకాకుళానికి కేంద్రబృందం

హైదరాబాద్, నవంబరు 15: ఎస్తులు పరిస్థితి తుఫానుకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తున్న కేంద్రబృందం శ్రీకాకుళం జిల్లాకుకూడా వెళ్ళాలని కేంద్రప్రభుత్వం ఆదేశించినట్లు భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడిక్కడ పి. టి. ఐ. ప్రతినిధితో చెప్పారు.

శ్రీ ఎన్. జి. రంగా మళ్ళీ రెండవసారి నాలుగురోజులపాటు శ్రీకాకుళం జిల్లాలో తుఫానుదెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తారు. ఆ జిల్లాలో తుఫానుదెబ్బతిన్న ప్రజలకు శాయశక్తులా సహాయం అందజేస్తానని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తమకు హామీ యిచ్చినట్లు శ్రీ రంగా వెల్లడించారు.

కేంద్ర పరిశ్రమల భద్రతా దళం బిల్లు

ప్రతిపక్ష ప్రతిపాదన తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబర్ 15 : కేంద్రరంగ పరిశ్రమల భద్రతాదళ నిర్మాణం నిమిత్తమై ప్రతిపాదించిన బిల్లుకు సంబంధించి రాజ్యాంగ విషయకమైన అంశాలను వివరించడానికి అటార్నీ జనరల్‌ను పార్లమెంటు ముందుకు పిలిపించాలని ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని లోక్‌సభ నేడు తిరస్కరించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇం) ప్రతిపాదించారు. అనుకూలంగా 50 వోట్లు, ప్రతికూలంగా 79 వోట్లు వచ్చి తీర్మానం లోపించేయబడింది.

హైదరాబాద్, నవంబరు 15 : ఏడవ జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌కు జరుగుతున్న దక్షిణమండల పోటీలో ఆంధ్రప్రదేశ్ నేడు కేరళను 2—0 స్కోరుతో కొడించింది. పోటీ నేడే ప్రారంభమైంది. రెండు గోల్సును రామమోహన్ కొట్టాడు.

కొన్ని రాష్ట్రాల భగ్నమైన రాజ్యాంగ వ్యవస్థ త్వరలోనే పునరుద్ధరింపబడగలదనీ ఆశ

తర ఎన్నికల మూలంగా సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడగలవని తాను ఆశిస్తున్నట్లు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

గవర్నర్ల రెండురోజుల సమావేశానికి రాష్ట్రపతి నేడిక్కడ ప్రారంభోపన్యాసం జరిపారు.

బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరుగనున్న ఎన్నికలను గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ పాలనా పురోగతి, ఆర్థికాభివృద్ధి లేదా ఆధునికీకరణ పథకాలు అమలు జరపడం, ఇరువురు సమాజవాదుల స్థానంలో సంయుక్తప్రభుత్వాలు ఏర్పడడం వల్ల సమాజవాదుల సేకరణ కృషి జరగకపోవచ్చునని అనుమానించారు.

అంతర్రాష్ట్రీయ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ ఉత్తర వియత్నాంపై బాంబింగ్ నిలుపుదల జరగడం హర్షదాయకమన్నారు. ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీలు పారిస్ సదస్సులో పాల్గొనడం ఇరువురికీ ఆనందకరమైన విషయమనీ అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రాల గవర్నర్లతో పాటు, ప్రధాని మంత్రి, దేశ ప్రధాని, దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌లతో సీనియర్ మంత్రులు కూడా పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు: నేను నిరాడంబరుడు రాష్ట్రపతిగా నేను నిరంతరమైన, సుస్థిరమైన రాజకీయ కార్యకలాపాలు జరిగాయి. పొరుగు రాష్ట్రాలలో ప్రభుత్వాల మార్పిడి జరిగిన సంగతి గురించి, రాష్ట్రపతిపాలన విధించడానికి దారి తీసిన సంగతి గురించి మీకు నేను వేరే చెప్పనవసరం లేదు. ఈ కాలం మీకు తెలాగడ్డ కాలమని నాకు తెలుసు. మీ రాష్ట్రాలలో కొన్ని సందర్భాలలో రాజ్యాంగ అధికారులుగా మీ మీ పనులను నిర్వహిస్తూనే కొన్ని సందర్భాలలో నేరుగా రాష్ట్రపతికి, పార్లమెంటుకు జవాబుదారీ అయిన పరిపాల

మిగతా 4 వ పేజీలో



ఏజెంట్లు కావలెను

రు. 255 వెల గల, 3 బ్యాండ్స్, ఆల్ వకల్ పోర్టబుల్ "ESKO" ట్రాన్సిస్టర్లను పెట్టు ఒకటికి రు. 85 కమిషన్ మీద ఏజెంట్లు కావలెను. కాంపిల్ ట్రాన్సిస్టర్ మలభమైన వాయిదాల చెల్లింపుపై పొందవచ్చును. ఇంగ్లీషులో వ్రాయుండి. Mulk Raj Loomba(215), Urdu Bazar, Delhi-6

రిజిస్ట్రేషన్ సూచన

ఇందువల్ల అందరికీ తెలియజేయడమేమనగా పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరు తాలూకా ఏలూరుబస్తీ దక్షిణపు వీధి కాపు రస్తులు విశ్వబ్రాహ్మణులు జీరాయితీదార్లు వెనుగొండ తళ్ళయ్యగారి కుమారుడు వెంకటశాస్త్రి అను అసామి 12—8—1968న తేదీన ఆయనకు ఏలూరులోని ఇండ్లు, భూములు, కొత్తూరులోని భూములు, ముండూరి పార్వతీశం తనసేర వ్రాయించి యిచ్చిన అస్వాదీన తనఖా డస్తావేజు బాకీ రు. 2000 అనలున్నూ, వడ్డీయున్నూ తన తరఫున్నులలో ఏలూరులోని తన మేడ పర్శింగ్ తన భార్య వెనుగొండ నారాయణమ్మ జీవిత కాలం అనుభవించి ఆమె అనంతరం తన కుమారుడైన వెనుగొండ శివబ్రహ్మానందార్యుకు సంపూర్ణ హక్కులతో చెందులాగునయున్ను తన కుమారుడైన గొల్లపల్లి భద్రకామ్మకు ఏలూరులోని తన తాలూకు R.S.NO 354/2 లో 1.97 లో దక్షిణపైపు య. 1.0 భూమి (33 చ. సెం. 46 చ. మీ) దిరిశాల శేషారావు వల్ల తను క్రయం పొందిన, పాత పెంకుటింటిలో దక్షిణంపైపు సగం వంతు ఇల్లు స్థలం 65 చ. గ. (54.348 చ. మీ) చెందులాగునయున్ను తన కుమార్తెయైన గొల్లపల్లి గంగారత్నంకు పైన ఉదహరించిన పాతపెంకుటింటిలో ఉత్తరంపైపు సగంచ.గ. 65(54.348చ.మీ)చెందులాగునయున్నూ తన కుమార్తెయైన అంగులూరి శేషరత్నంకు కొత్తూరు గ్రామంలోని R S NO. 90/1 లో తూర్పుపైపు య. 0.60 లో దక్షిణంపైపు య. 0.30 ట్లు (0.121 హెక్టార్లు) చెందులాగునయున్ను తన కుమారుడైన వెనుగొండ శివబ్రహ్మానందార్యులుకు కొత్తూరుగ్రామంలోని R S NO 90/1లు తూర్పుపైపు య. 2.0 లో పడమరపైపు య. 1.40 ట్లు (0.567 హెక్టార్లు) చెందులాగునయున్ను, తన కుమార్తెయైన వెనుగొండ నాగమహాలక్ష్మికి కొత్తూరు గ్రామంలోని R. S. NO. 90/1 లో ఉత్తరంపైపు య. 0.30 ట్లు (0.121 హెక్టార్లు) ముండూరి పార్వతీశం వలన తనకు రావలసిన అ. తనఖాబాకీ చెందులాగునయున్ను మొదలగు ఏర్పాట్లతో ఒక వీలునామా వ్రాసినట్టున్ను, సదరు వెనుగొండ వెంకటశాస్త్రి ఏలూరులో 13—8—68 న మరణించినట్టు చెపుతూ, అతని కుమార్తెయైన గొల్లపల్లి భద్రకామ్మ సదరు వీలునామాను ఏలూరు జాయింటు సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది 25—9—1968 తేదీన రిజిస్టరీ నిమిత్తమై దాఖలు చేసినారు. సదరు వీలునామా ఉత్పత్తి విషయమై ఇండియన్ రిజిస్ట్రేషన్ అక్టు 1908 యొక్క సె.41(2) మనుసరించి విచారణ పైనపేర్కొన్న ఆఫీసులో తేది 20—11—1968న ప్రారంభించబడును. సదరు వీలునామా ఉత్పత్తి విషయమై ఆక్షేపించు కక్షిదార్లు వాయిదాకు కనీసం వారం రోజుల పూర్వమే తమ ఆక్షేపణలు తెలుపుచూ సాక్ష్యులకు సమనులు వగైరాజారీచేయించుకొని వ్యవహారగ్రంథములు జర్బుకోవలసినదిగా తెలియజేయడమైనది.

(సం) వి వెంకటేశ్వరరావు
జాయింటు సబ్ రిజిస్ట్రారు I,
రిజిస్ట్రారుఆఫీసు,ఏలూరు, ది26—9—68

వ్యాపారము

బాలాజీ ఇంక్ కు అవసరము వారుండి అన్ని రంగుల కొరకును.
Balaji Ink Products.
Cuddapah. (A. P.)

లీజుకు

సికింద్రాబాద్‌లో మంచి రైస్‌మిల్లు కీలుకొరకు వివరములకు : రాజా సుబ్బారావు, ఎల్లాడిస్టీవ్ వర్కింగ్, బేగంపేట, సికింద్రాబాద్. ఫోన్ : 13891.

హోమియోపతి

హోమియోపాథి కోర్సు పాస్టయినవారికి, M. D. H. Diploma పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకుండి. వివరములకు :
Hind Homeopathic College,
(A.P.M.). Sonepat (Haryana).

టైపింగ్

టైప్‌రైటింగ్‌లు, స్టేషనరీమార్టర్లు, టెలిప్రింటర్ & టైర్‌లెస్ అవసరార్థం ఉద్యోగులకు "ట్రెయినింగ్" యివ్వబడును. వివరములకు 1 రూ M. O. చేయుము.
Indian Technical Training Institute
(Affiliated & Recognised)
4/18th Brodipet—Guntur-2.

వేలము ఆమ్మకము

సుమారు 1700 టన్నుల రైలుకమ్మలు, రీ—రోలబుల్, మెట్టింగుస్క్రాప్ వగైరాలను, (1) తేది 27—11—68నాడు మెకానికల్ స్టోర్స్ డిపో, గోల్డన్‌రాక్‌యందును, (2) తేది 28—11—68 నాడు ఇంజనీరింగ్ స్టోర్స్ డిపో, గోల్డన్‌రాక్‌నందును వెండు దినములలోను ఉ. 9 గంటలకు దక్షిణ రైల్వే, సర్కులేటింగ్ ఆఫీసర్సు వారి ఉత్తర్వుల ప్రకారము, ముగ్ & కంపెనీ, మద్రాస—1. వారిచే వేలములో అమ్మబడును.

VI అసిస్టెంట్ జడ్జి సిటీ సివిల్ కోర్టు మద్రాస్ O. S. No. 1783/1968
బా.మె.మార్జాసీన్‌లరఫున మంగారాయ్‌మార్వాడీ (ప్రతివాదులు : Ch. సత్యనారాయణరాజు, మరియు డి. కృష్ణంరాజు.

D. కృష్ణంరాజు, కొప్పర్లి పోస్టు, భీమవరం తాలూకా(ప. గోదావరిజిల్లా).

1—4—65 పరియు 6—4—65 తేదీలలో వాది అంగడిలో బట్టలుకొనినందులకు గాను నీవు ఇచ్చిన డబ్బు చెల్లపోగా బాకీ రూ.2015—05లు (వడ్డీతోసహా) మరియు ఖర్చులు వసూలుచేయుటకుగాను సీపీసీసీసన్ సెక్షనుపరచిన దావా 6—12—68 వ తేదీ ఉ. 11 గం.కు విచారణ చేయబడును.అప్పుడు నీవుగాని నిద్వారాగాని నియమింపబడిన అడ్వొకేటుగాని రానిపక్షము పైదావాను విచారణచేసి ఎక్స్‌పార్టీ తీర్పు చేయబడును.
మె. టి.ఎస్. అరుణాచలం, వి.తిరువెంకటాచారి,
వాది తరపు న్యాయవాదులు.

WANTED FOR TRAINING

Telegraphists, Wireless operators, Rly. Telegraph Signallers గా శిక్షణ పొందుటకు Matric Pass or Failed అభ్యర్థులు One Ruppee M.O. పంపుచూ Prospectus and application form కు వ్రాయవలెను.
Principal Telegraph Training College Recognised
H.O. BHI-MAVARAM, (W. G. Dt.)
Branch:— TUNI (E. G. Dt.)

కొత్త పన్నులకు తప్పని స్థితి

కె. సి. పంత్ సూచన విదేశ సహాయం అస్థిరతగా ఉన్న ఫలితం

న్యూఢిల్లీ, నవంబర్ 15:

ఆర్థిక సాంఘిక లక్ష్యాలను సాధించడానికి పన్నులు అత్యంత ముఖ్యమైన సాధనమనీ, వికేంద్రీకరణం అస్థిరమైనప్పుడు, నేలాబివృద్ధికోసం అంతరంగికి వనరులను విస్తృతం చేసికోవడానికి దానిని వినియోగించుకొనుటకు తప్పనిసరి కేంద్ర రెవెన్యూ, వ్యయశాఖల మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడిక్కడ చెప్పారు.

భారత వాణిజ్య పారిశ్రామికవేత్తల సంస్థలు తెలిపిన అభిప్రాయాలనుదృష్టిలో పెట్టుకొని, భూతలింగం నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ పంత్ చెప్పారు. ఈ సదస్సులో తగిన నిర్ణయానికి రావడానికి యీ సభ తీర్మానాల ప్రభుత్వానికి తోడ్పడగలదన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. ఎం.మోడీ స్వాగతం చెబుతూ, కంపెనీల, అభివృద్ధికి వీలుగా కార్పొరేట్ పన్నులను పటిష్టం చేసే విధానాన్ని యీ సమావేశం సూచించాలని కోరారు.

రాబడులను, ఆదాయాలను వెల్లడించని వారిని శిక్షించడానికి అవకాశం యిచ్చే శక్తవంతమైన ఆధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయవచ్చునని ఆయన అన్నారు.

పన్నుల విధింపులో కొత్తభావాలకు,కొత్త దృక్పథానికి ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వగలదంటూ, పన్నుల ఎగవేతను అరికట్టడానికి తీవ్ర చర్యలు తీసికొనడం తప్ప గత్యంతరంలేదన్నారు.

ఈ సమావేశం రెండు రోజులు జరుగుతుంది. కార్పొరేట్ పన్నుల విధానం, రాబడి, ఆదాయం పన్నుల చట్టాలలోనిపెనాల్‌క్షన్‌లు మొదలయిన వాటిని గురించి యీ సమావేశం పరిశీలిస్తుంది.

వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఎగుమతి

గాంధీ దర్శన్ ప్రాజెక్టు

నిర్మాణ కార్యక్రమానికి ప్రధాని ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 15 : గాంధిజీ జీవితం సందేశాల గురించి వివరంగా తెలియజెప్పే "గాంధి దర్శన్" అనే అంతర్జాతీయ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

రాజఘాట్‌కు సమీపంలో యీ ప్రాజెక్టు నిర్మింపబడుతున్నది. దీనిలో 8 థియేటర్లు, ఆడిటోరియం, అంతర్జాతీయ విభాగం వుంటాయి.

దక్షిణ రైల్వే

నోటీసు

నిన్న బంగీల "స్మాల్సు" రవాణా చేయుటలో (i) చార్జీ చేయబడు కనీసపు లూకం (ii) చార్జీ చేయబడు కనీసపు మొత్తము యొక్క వివరాలు.

1968 డిసెంబరు 15 వ తేదీ నుండి చార్జీ చేయబడు సరకు యొక్క కనీసపు బరువు 20 కిలోమీటర్లనుండి 40 కిలోమీటర్లకు పెంచింపబడినది. అదే దినము నుండి అనగా 1968 డిసెంబరు 15 వ తేది నుండి పిన్న బంగీల కనీసపు చార్జీ ప్రస్తుతపు రూ. 3 నుండి రూ. 8/- కి పెంచింపబడినది.

మద్రాసు, తేది12-11-68 | రీఫ్ కమర్షియల్ మేనేజరు సెంట్రలు.



ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఫ్ బిల్డర్డ్ ఆఫీసు స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచ్ గేట్, బొంబాయి-1.

మద్రాసు / పోర్టు బ్లయర్

m. v. 'అండమాన్'

పై నౌక మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 18-11-1968వ తేది మ॥ 2 గంటలకు బయలుదేరును.

నౌకల యొక్క రాకపోకలు 18-11-68 తేది ఉ॥ 10 గంటలనుండి పడమట కన్వేనం. 1 నందు ప్రారంభింపబడును.

నౌక రేవు వదులుటకు 24 గంటలు ముందుగా ప్రయాణీకులు తమ టిక్కెట్టు తీసుకోవలెను.

17-11-1968 తేది మ॥ 12 గంటల లోగా రవాణాకు సరకులు చేరవేయవలెను. ఆలస్యరాత్రి రవాణాకు సరకులు అంగీకరింపబడవు. ఇతర వివరములకు ఏజెంట్లను సంప్రదింపండి.

ఏజెంట్లు :
కే.పి.వి. షేక్ మహమ్మద్ రావర్ & కో,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్:25756 (5 Lines) | తంతి: 'SHIPINDIA'



'సైగాన్' రాయబారాలు శాంతి చర్చలుండవు

హనోయ్‌తో నేరుగా సంప్రతించబోమని అమెరికా పునరుద్ఘాటన

వాషింగ్టన్, నవంబరు 15:

సైగాన్‌నుంచి ప్రాతినిధ్యం లేకుండా నేరుగా ఉత్తర వియత్నాంతో అమెరికా చర్చలు జరిపే పథకమేదీ లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది.

ఈ పామీ సైగాన్‌కు ఇప్పటికే పలక్షంగా దక్షిణ నియంత్రణం పారిస్ చర్చలలో పాల్గొనేలా చేసేటందుకు కృషి జరుగుతున్నది. ఎన్‌గుయెన్‌వాన్‌థియూను పారిస్ చర్చల బహిష్కరణను నిరమించుకునే విధంగా ఒప్పించాలని తెలియజేసిన మంతనాలు సైగాన్‌లో జరుగుతూనే వున్నాయి. విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ కారల్ బ్రాంచ్ సైగాన్ మాటలంగా ప్రతిష్టంభనకు లోనైన ఈ పారిస్ చర్చలను సైగాన్ లేకుండా కొనసాగించే ప్రసక్తియే లేదని ప్రకటించారు.

"మేం సైగాన్" పారిస్ వస్తుందని చర్చలలో పాల్గొంటుందని ఆశిస్తున్నాం' అని అన్నారాయన.

ఎన్‌గుయెన్ వాన్‌థియు తన పట్టుదలను ఇంతవరకు వదలలేదు. సైగాన్‌కు ప్రధాన పాత్రను నాయకత్వాన్ని యిచ్చి చర్చలలో అమెరికా కేవలం అనుబంధ పక్షంగా పాల్గొనాలని ఎన్‌గుయెన్‌వాన్‌థియూ వాదిస్తున్నారు. అంతేగాదు తమతో చర్చలలో భాగస్వామిగా వియత్‌కాంగ్‌కు ఆయన సమాన ప్రతిపత్తి ఇవ్వనిరాకరించారు. సైగాన్ లేనిదే చర్చలలో అమెరికా పాల్గొనదన్న పామీని అమెరికా ప్రకటించటం గత 24 గంటలలోను ఇది రెండోసారి.

ఇంద్రప్రస్థ సంఘటన

(1వ పేజీ తరువాయి)

కరించడంలేదని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ పి.కె. వాసుదేవన్‌నాయర్, శ్రీ మహేర్ సింగ్‌భారతి, శ్రీ దేవసేన్‌లు దేశీయాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్ రాజీనామా చేయాలని కోరారు.

శ్రీ చవాన్ సభవారిని పెద్దతోవ పట్టిస్తున్నారని శ్రీ రాబరాయ్ అన్నారు. పోలీసులు చేసిన పనులు వెలుగులోకి రావడానికి వివరణ ఒక్కటే మార్గమని తాము నిరూపించగల మన్నారు.

శ్రీ విభూతి మిశ్రా ప్రసంగించడానికి యత్నించగా ప్రతిపక్షాలవారు అడ్డు తగిలారు. సభలో అయిదు నిముషాలు పరస్పర వాగ్యుద్ధం జరిగింది. సభవారిని శాంతపరచడానికి సభాపతి శ్రీ సంజీవరెడ్డి యత్నించారు.

అర్జున్‌సింగ్ శవపరీక్ష రిపోర్టును ఆయన భార్యకుఎందుకుఇవ్వలేదనిశ్రీరాయ్ ప్రశ్నించారు.

శ్రీ సోంతి చప్పట్లు కొట్టగా సభాపతి మందలించారు. అర్జున్‌సింగ్ కుటుంబంవారు ఆడిగారో లేదో తమకు గట్టిగా తెలియదని, ఆడిగితే తప్పక ఇస్తారని శ్రీ చవాన్ అన్నారు.

న్యాయవిచారణకు సంబంధించి ప్రభుత్వం లోగడనే తన వైఖరిని వివరించి ఉందని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ చవాన్ పేర్కొన్నారు. పోలీసు బలం ఎక్కువగా ఉపయోగించడం జరిగిందని, ఇది విచారకరమని ఆయన అన్నారు.

ఇంద్రప్రస్థ సంఘటనలపై ఢిల్లీ డిప్యూటీ పోలీసు కమిషనర్ తమ నివేదికను సెప్టెంబరు 24న సమర్పించారని శ్రీ చవాన్ చెప్పారు.

పోలీసులలో సబ్ ఇన్‌స్పెక్టరు స్థాయివరకు ఏమి చేశారో దర్యాప్తు చేయవలసిందిగా డిప్యూటీ కమిషనర్‌కు కోరడం జరిగిందని, ఆయన నివేదిక ప్రభుత్వానికి నవంబర్ 12న చేరిందని, పరిశీలనలో కలదని అన్నారు.

బికానీర్, ఎటానీకోట, షదోల్,నౌపాలిలలో పోలీసు కాల్పుల వివరాలు దేశీయాంగ మంత్రి సభవారికి తెలియజేశారు.

ఆస్తులకు, ప్రాణాలకు నష్టం కలిగించే రీతిని చట్టు విరుద్ధంగా సమకూడిన వారిని చెల్లాచెదరు చేయడానికి పోలీసు కాల్పులు జరిగాయి.

ఢిల్లీలో తల్లుల ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబరు 15 : రాజఘాట్‌వద్ద సుమారు 300 మంది తల్లులు, పిల్లలు దేశంలో "పూర్తి సంపూర్ణ నిషేధం" అమలు చేయాలని కోరుతూ, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఎదుట ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలకు డాక్టర్ సుశీలా నయ్యర్ నాయకత్వం వహించారు.

గాంధి శత జయంతి సందర్భంగా, జరుగుతున్న "గాంధిజర్నల్" ప్రదర్శనను ఏర్పాట్లను శ్రీమతి గాంధి ప్రారంభించిన సందర్భంలో ఈ ప్రదర్శన జరిగింది.

ప్రదర్శకులు, "బాలల భావి భాగ్యోదయానికి పూర్తిగా సంపూర్ణ నిషేధం", "సంపూర్ణ నిషేధం భారత్‌లోని తల్లుల కోర్కె" అనే నినాదాలు చేశారు.

ఆ తరువాత ప్రధాన మంత్రికి ప్రదర్శకులు తమ కోర్కెలతో ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

తణుకు ఆంధ్ర సుగర్స్‌కు చెరకు సప్లయి నిలిపివేత

రైతుల సంఘం తీర్మానం : టన్నుకు నూరు రూపాయలు చెల్లించాలని నిర్ణయం

తణుకు, నవంబరు 15:

తణుకు ఆంధ్రా సుగర్సుకు టన్నుకు వందరూపాయలు ఇచ్చేవరకు చెరకు సరఫరా నిలిపివేస్తూ, ఆంధ్రా సుగర్సు రిజర్వు ఏరియా చెరకు సప్లయి దారుల సంఘం నేడు తీర్మానించింది.

శ్రీ కె. కామేశ్వరరావు అధ్యక్షతన శ్రీ కృష్ణ రైస్‌మిల్లు ఆవరణలో సమావేశమై, రైతుసాక్షిగా సరాసరి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సూచించిన చెరకుధర టన్ను ఒకటికి నూరు రూపాయలలేటు ఆంధ్రా సుగర్సు యజమానులు చెల్లించుటకునిరాకరిస్తే రైతులు చెరకు లోటం నిలిపివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

తీర్మానాన్ని సభకు హాజరైనదరెండువేలమంది కరతాళధ్వనులతో ఆమోదించారు. సభకు ముందు అధ్యక్షులు నివేదిక సమర్పించారు.

దాగుల్లపాక్టరీ చెరకు సంఘం అధ్యక్షులు శ్రీ జి. సి. సత్యనారాయణ తమ ప్రసంగంలో సంచదార పరిశ్రమ కంట్రోలు సాధించి యజమానులు కోట్లాది లాభాలు ఆర్జించారని, రైతులు కనీసధర ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని, రైతాంగం కష్టనష్టాలుగా తమ శక్తితో కనీసధరలు సాధించేవరకు చెరకు తోలరాదని అన్నారు.

కొప్పూరు శాసనసభ సభ్యులు శ్రీ కే. బుచ్చి రామయ్య సంచదారకు రెండు రేట్లు నిర్ణయించడాన్ని తీవ్రంగా నిరసించారు. ఉత్తరాంధ్ర రైతులు 125 రూపాయలరేటు, ఉత్తరప్రదేశ్‌లో, మహారాష్ట్రలో సాధిస్తే దక్షిణాదినున్న రైతులకు సంచదారమిల్లుల యజమానులు రైతులకు కనీసరేటు ఇవ్వ నిరాకరించడం ఘోరమైన అన్యాయమని, రైతులంతా ఒక కట్టుబాటులోవుండి సందరూపాయల రేటును సాధించాలని కోరారు.

పాలకొల్లు సహకార సంఘాల తరపున శ్రీ కె. సత్యనారాయణరాజు, చిన్నరైతులు డబ్బును, 2 రూపాయలు, 3 రూపాయలకు వడ్డీకి తెచ్చి చెరకు పండించారని, సందరూపాయలరేటుకన్నా తగ్గరాదని, 37 వ రూలు ప్రకారం చెరకు దిగుమతి కూలి ఫ్యాక్టరీలే భరించాలని, క్రమ్మువద్దతినిల్చి రైతులకు నష్టమని, కాన దానిని ఉపసంహరించాలని తీర్మానించారు.

కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథం వందన సమర్పణతో సభ ముగిసింది.

వి. సి. స్టోర్సు సర్వసభ్యసమావేశం

వచ్చేనెల 14 న ఏర్పాటు

విజయవాడ, నవంబరు 15 : విజయవాడలో సూపర్‌బజారు నిర్మాణానికి యది ఏర్పాట్లు చేయటానికి వీలుగా, విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు నిబంధనలను సవరించాల్సి వున్నందున, అందుకు స్టోర్సు సర్వసభ్య సమావేశాన్ని డిశంబరు 14 వ తేదీ ఉదయం 10 గంటలకు ఆంధ్ర జింఖానా గ్రౌండ్సులో ఏర్పాటు చేయబడింది. డిప్యూటీ రిజిస్ట్రార్ స్టోర్సు సూచన నిర్వహణాధికారి శ్రీ కె. వి. కృష్ణమూర్తి యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

విజయవాడ సూపర్‌బజార్‌కు స్థలం సర్దుబాటు కావటంలో, అందుకు తగిన నిధులు 4 లక్షల రూపాయలు కూడా ప్రభుత్వం విడుదల చేసిందని కూడా ఆయన తెలియజేశారు.

శ్రీ కృష్ణమూర్తి సూపర్‌బజార్ నిర్వహణకు పూనాలో నిర్వహింపబడే 8 నెల శిక్షణ కేంద్రంలో ప్రత్యేక శిక్షణ పొందారు. అలాగే స్టోర్సు మేనేజరు శ్రీవెంకటనీడు కూడా సూపర్ బజార్ మేనేజరు శిక్షణ, పర్చేజింగ్ ఆఫీసరు శిక్షణ కూడా పొందారు.

స్టోర్సు సాధించిన అభివృద్ధిని సమీక్షిస్తూ, ఆప్టోబరు నెలలో 10 లక్షల రూపాయలకు సైగా అమ్మకాలు జరిగాయని, యీ సంవత్సరంలో యిదే రికార్డు అమ్మకం అని విశదం చేశారు. సెప్టెంబరు నెలలో రోజుకు సగటు అమ్మకం 27 వేల రూపాయలుంటే అక్టోబరులో సగటు అమ్మకం 44 వేల రూపాయలకు పెరిగిందని వివరించారు. అందుకు కలెక్టరు, సబ్‌కలెక్టరు, ప్రజలు యిచ్చిన సహకారానికి కృతజ్ఞత ప్రకటించారు.

రష్యా వ్యతిరేక ప్రదర్శనలు

డ్యూబెక్ విమర్శ

ప్రాగ్, నవంబరు 15 : గతవారం చెకోస్లొవాకియాలో జరిగిన సోవియట్ వ్యతిరేక ప్రదర్శనలను ఖండిస్తూ, చెక్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ అలెగ్జాండర్ డ్యూబెక్ దేశంలో ప్రశాంత పరిస్థితులు యేర్పడటంగా సోవడానికి నాయకులను కోడిపోయారని నిందిస్తూ, రష్యా వ్యతిరేక వ్యాపిగ్రస్తులైన వారే ప్రధాన కారకులని విమర్శించారు.

190 మంది సభ్యులుగల పార్టీ సెంట్రల్ కమిటీ సర్వసభ్య సమావేశంలో చెక్ దురాక్రమణానంతరం తొలిసారి ప్రసంగిస్తూ శ్రీ డ్యూబెక్ పైవిధంగా విమర్శించారు.

దేశంలో సోషలిస్టు శ్రేణి ఆవలంబించి, అనుభవం తక్కువ రాజకీయ పరిజ్ఞానం తక్కువగల యువతరం తప్పుదోవ పట్టకుండా చూసినప్పుడే సామ్యవాద వ్యతిరేక శక్తులను ఆణచివేయడం జరుగుతుందని శ్రీ డ్యూబెక్ అన్నారు.

"సోవియట్ యూనియన్‌లో వర్గసహకార్యత సమం ఆదినుంచి అడుగుతున్నాం, ఇకపై కూడా విస్మరించరాదు" అని ఆయన ఉద్బోధించారు.

"మన విధానం అంతర్జాతీయవాదికతత్వం. ఇది సంకుచితమైన జాతీయతత్వాన్ని సహించదు. మనం యితర సోషలిస్టు దేశాలతో కలసి కట్టుగా సామ్రాజ్యవాదతత్వాన్ని, కొత్త యుద్ధ ప్రమాదాన్ని దొదుర్కొందామని కృతనిశ్చయులం కావాలి" అని ఆయన ఉద్బోధించారు.

జనవరిపప్పుడంలోని సిద్ధాంతాలను 'జాతీ స్లావా సిద్ధాంతాలను అవలంబి చేయాలని ఆయన అన్నారు.

విద్యార్థులలో పొదుపు

మంత్రి తిమ్మారెడ్డి వివరణ

విశాఖపట్నం, నవంబర్ 15 : విద్యార్థులు పొదుపరితనం అలవరచుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం పొట్టుగ్రాడ్యుయేట్ ఫాకల్టీ అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

సైన్సు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. శ్రీకాకుళంజిల్లాలో తుఫాను నష్టాలను శ్రీ తిమ్మారెడ్డి ప్రస్తావించారు.

విద్యార్థులు పొదుపు చేసినదాని నుంచి తుఫాను బాధితులకు సహాయం చేయవలసిందిగా కోరారు.

మంచి బియ్యం సప్లయి చేయాలన్న పోస్టుగ్రాడ్యుయేట్‌ల అభ్యర్థనను ప్రస్తావించి విద్యాసంస్థలకు మంచి బియ్యం ఇవ్వాలన్నారు. ఈ విషయం కలెక్టర్ శ్రీ పి.ఎల్. శివరామ్ హామీ యిస్తారన్నారు. నుంచినీరు వగైరా తగినంత అందజేయడం జరుగుతుంది. మూడు పూల మాలలను శ్రీ తిమ్మారెడ్డి వేలం వేయగా 30 రూపాయలు వచ్చాయి. దానిని శ్రీకాకుళం తుఫాను బాధితుల సహాయ నిధికి ఇచ్చారు. (స్వ.వి.)

రాష్ట్రాల అనుమతి లేని ఓవర్ డ్రాఫ్టులు

కేంద్రం ప్రణాళిక సహాయంలో సర్దుబాటు : ఆర్థిక సంఘం సిఫారసు

న్యూఢిల్లీ నవంబర్ 15:

రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న అనుమతిలేని ఓవర్ డ్రాఫ్టులను కేంద్ర ప్రణాళిక సహాయంలోగాని లేదా రాష్ట్రాలకు రావలసిన కేంద్రపన్నులలోగాని సర్దుబాటు చేయవచ్చు.

అనుమతిలేని ఓవర్‌డ్రాఫ్టులను తీసుకునే రాష్ట్రప్రభుత్వాల వైఖరిని నిలుపుదల చేయడానికి పై నిధానాన్ని ఆత్మీకరించాలని సూచించారు.

సంఘంవారి తాత్కాలిక నివేదికను నేడు లోక్‌సభకు సమర్పించారు. ఎప్పటియినా అనుమతి లేకుండా ఓవర్‌డ్రాఫ్ట్ చేయడం జరగితే రిజర్వుబ్యాంకు వారు పై పథకం ప్రకారం కేంద్రానికి తెలియజేస్తారు. ఓవర్ డ్రాఫ్టును చెల్లించడానికి నిమవర్యలు తీసుకోవడంలేదన్నారని రాష్ట్రప్రభుత్వాన్ని కేంద్రం అడుగుతుంది.

ఓవర్‌డ్రాఫ్టును సర్దుబాటు చేసే స్థితిలో రాష్ట్రప్రభుత్వం లేకపోతే ఆ సంవత్సరం ప్రణాళికా సహాయంగా చెల్లించవలసిన మొత్తాన్నిగాని, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే వాటాసుగాని ముందుగా విడుదల చేస్తారు.

ఆ సంవత్సరం రాష్ట్రానికి రావలసిన మొత్తం సర్దుబాటు పరిపోకపోతే, అలా భారాలనుంచి రావలసిన సమయంవల్ల మొత్తాలను అడ్వాన్స్ గ్రాంటుగా మంజూరు చేస్తారు.

పై విధానాన్నిమినహించి ఓవర్‌డ్రాఫ్టులను రద్దు చేయలేమనిగాని, లేక ఓవర్‌డ్రాఫ్టులు తీసుకోవలసి ఉంటుందనిగాని రాష్ట్రం నష్టగా పేర్కొంటే, రాష్ట్రప్రభుత్వం పక్కలు చెల్లిన పరిస్థితి కొనసాగినియడమా లేక రాజ్యాంగపరిధ్యా తగుచర్య తీసుకోవడమా అన్నది కేంద్రం యోచించాలని వారు సూచించారు.

అనుమతిలేని ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోకుండ అసలే ముందుజాగ్రత్త చర్యలను సంఘంవారు సూచించారు.

రాష్ట్రస్థాయిలో లోటుబడిన ఆర్థిక విధానం ఉండరాదు. రాష్ట్ర ప్రణాళికలు రాష్ట్రం వనరులకు, కేంద్రంనుంచి లభ్యం కాగల వనరుల సమసరించి ఉండాలి. రిజర్వు బ్యాంకునుంచి అప్పులు తీసుకునే మార్గాలా వనరులుగా భావించరాదు.

పూహించని పరిణామాలవల్ల రాష్ట్రం చిక్కులు ఎదుర్కొనవలసివస్తే వనరులు సంపాదించుకోవడంగాని, వ్యయాన్ని లగ్గించడంగాని చేయాలి.

ప్రణాళికేతర వ్యయంలో లోటు వస్తుందని రాష్ట్రప్రభుత్వం భావిస్తే, ప్రణాళికేతర వ్యయం తగ్గించే అంశం పరిశీలించాలి. పెట్టుబడిమీద వచ్చే ఆర్జనను సంపాదించుకోవాలి.

సాధ్యమైనన్ని ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం చేసినా అవసరమైన అదనపు ఖర్చును తట్టుకోలేకపోయినా, పెట్టుబడి బడ్జెట్ సరిపాకపోయినా అప్పులకు ముణ్ణాసం కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరాలి. ఆటంటి సందర్భాలలో కేంద్రం అవసరమైన సహాయం యివ్వాలి.

సంవత్సరం మధ్య ఆరునెలలలో రాబడి వస్తులో రాష్ట్రాల వాటాను తరచుగా విడుదలచేసే అంశం కేంద్రం పరిశీలించాలి.

ప్రతిరాష్ట్రానికి ఆర్థికశాఖలో వనరుల విభాగం ఉండాలి.

మూడవ ప్రణాళిక చివరనుంచి అనుమతిలేని ఓవర్ డ్రాఫ్టుల సమస్య తీవ్రమైందిగా భావించిందని సదరిక పేర్కొన్నది.

1966—67 లో రాష్ట్రాలకు 149 కోట్ల అడ్వాన్సు బుణాలను కేంద్రం మంజూరు చేయవలసి వచ్చింది. 1967—68 లో 129 కోట్ల అడ్వాన్సు బుణాలు యిచ్చింది.

17 రాష్ట్రాలలోను ఆరు,ఏడు రాష్ట్రాలు ఎప్పుడు అనుమతిలేని ఓవర్‌డ్రాఫ్టులు తీసుకుంటున్నాయి. యివి అప్పు తలపెట్టి ఆదాయం తక్కువగా కలిగిన రాష్ట్రాలు కావు.

బొంబాయి, నవంబరు 14 : ఉత్తర బొంబాయిలోని ఒక ప్రొవిజన్ స్టోర్సులో గత రాత్రి అగ్ని ప్రమాదం సంభవించగా లక్ష రూపాయల విలువైన సరుకులు గుర్తుపోయాయి.

ప్రపంచ సుందరిగా ఆస్ట్రేలియన్ కన్య

లండన్ పోటీలలో బ్రిటన్, బ్రెజిల్ లకు తర్వాతిస్థానాలు

లండన్, నవంబరు 15 : 53 మంది దేశాల అందాల కన్నెలు పాల్గొన్న అందాలపోటీలో 18 సంవత్సరాల ఆస్ట్రేలియన్ కన్య సెక్సీలోరీ స్టమ్మర్‌కు ప్రథ

గ్రామాలలో విప్లవ స్థావరాల ఏర్పాటు

నక్సల్బరీవాదుల కార్యక్రమంలో అగ్రస్థానం దే

హైదరాబాద్, నవంబరు 15:

శ్వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో విప్లవ స్థావరాలను ఏర్పాటుచేయాలని కమ్యూనిస్టు విప్లవవాదులైన నక్సల్బరీ వర్గంవారు నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మావో వ్యూహం ఆధారంగా గ్రామీణ ప్రాంతాలలో విప్లవ స్థావరాల స్థాపనవంటి ప్రాథమిక చర్యలను వెంటనే గైకొనాలని ఇటీవల జరిగిన సమన్వయ సంఘం సమావేశంలో సభ్యులను కోరటం జరిగింది.

ఆ సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో నక్సల్బరీ వాదులు ఈ క్రింది విధంగా పేర్కొన్నారట. "సిద్ధాంత ప్రతిపాదకులైన అధికారంలో ఉన్నవారు ఒక వేపు ప్రజా పోరాటాలను అతి దారుణంగా అణచి వేస్తూనే, రెండవ వేపు ఎన్నికల మంత్రి పదవులు ఆశలుగా చూపి పోరాట భావం నుండి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు."

అమెరికా, రష్యా దొరల ప్రాబల్యాన్ని ప్రభుత్వం ఈ చర్యలు గైకొంటున్నట్లు కూడా వారు సవాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్,మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు నక్సల్బరీ సిద్ధాంతం వ్యాపించడం ఎట్లను, ఈ రాష్ట్రాలలో సాయుధ రైతు పోరాటాలు కొనసాగటం గట్టిగా వారు సంతృప్తి వ్యక్తంచేశారు.

సమాజంలోని తరగతి వర్గాల మధ్య వర్గ పోరాటం ఏర్పాటుచేయటం అవసరమే అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో విప్లవ స్థావరాలు ఏర్పాటుచేయటమే అన్నింటికన్నా ముఖ్యమని ఈ సమావేశంలో అంగీకరించారు.

భారతదేశం అమెరికా, రష్యా సామ్రాజ్యవాదులకు స్థావరంగా మారిపోయిందిగాబట్టి భారతదేశపు విముక్తికై పోరాటం సాగించాలి. మావో సిద్ధాంతాలను ఆచరించి అమెరికా రష్యా సామ్రాజ్యవాదులను కూలించగలమనే విశ్వాసాన్ని వారు వ్యక్తంచేశారు.

టన్నుకు 80 లకు చెరుకు అమ్మకం

రిజిస్టరు కాని చెరుకు రైతుల రాష్ట్ర సంఘం సంసిద్ధత

హైదరాబాద్, నవంబరు 15 : టన్నుకు 80ల ధరకు చెరకు విక్రయించడానికి రిజస్టరుకాని చెరుకు రైతుల రాష్ట్రసంఘం నిన్న సంసిద్ధత తెల్పింది.

ఆంధ్రప్రదేశ్‌లోని చెరుకు రైతులలో 70 శాతంమందికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెబుతున్న ఈ సంఘం (మిగతా 30 శాతం మంది చెరకు రైతులు చక్కెర మిల్లులవద్ద రిజిస్టరు అయినవారు) నిన్న ఒక ప్రకటన చేస్తూ, రిజిస్టరు అయిన చెరుకు రైతులు చెరుకు సరఫరా చేయకపోయినట్లయితే, తాము సరఫరా చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు తెల్పింది.

బెల్లంధరలు పడిపోయినందువల్ల తాము నష్టపోగలమనీ, చెరుకును బెల్లంగా మారిస్తే టన్నుకు రు. 80ల ధరకూడా గిట్టుబాటు కాదనీ ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. రాజబాబయ్య తెలియజేశారు. (యు. ఎన్. ఐ)

హిందువులపై పాక్ రేవు ఆంక్షలు

పాస్‌పోర్టుదారులైనా విధిస్తున్న వైనం

న్యూఢిల్లీ, నవంబరు 15 : ఇతరదేశాల పాస్‌పోర్ట్‌లుగల భారతీయులను ముఖ్యంగా హిందువులను పాకిస్తాన్ రేవులలో దిగడానికి పాకిస్తాన్ అనుమతించటం లేదనీ, హిందువులను రేవులలో దిగకుండా ఆటంకపరచడం జరుగుతున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లోకసభలో నిన్న చెప్పారు.

శ్రీ వోంప్రకాశ్ త్యాగి ప్రశ్నకు జవాబు చెబుతూ, ప్రధానమంత్రి భారత్ పాస్‌పోర్ట్ దారులకు పాకిస్తాన్‌లో దిగే సౌకర్యం లేదని ప్రభుత్వం సమాచారం సేకరించినట్లు వెల్లడి చేశారు.

ఈ విషయం పాకిస్తాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయటం జరిగింది. కాని వారు అందుకు అంగీకరించలేదని కూడా ప్రధాని చెప్పారు.

———:o:———

పాక్ వామపక్ష నాయకుల అరెస్టులు

కరాచి, నవంబర్ 15 : పశ్చిమ పాకిస్తాన్‌లో వామపక్ష నాయకుల అరెస్టులు నిన్న కూడా కొనసాగాయి.

కరాచీలో నిన్నరాత్రి జాతీయ అవామీ పార్టీ కార్యదర్శి శ్రీ జైనుద్దీన్ ఖాన్‌లోదీ, మరి నలుగురు రాజకీయ కార్యకర్తల అరెస్టు జరిగింది.

పెక్కుమంది విద్యార్థి నాయకులను నిర్బంధించడం జరిగింది.

గవర్నర్ శ్రీ మహమ్మద్ మూసా మొన్న పాకిస్తాన్ రేడియోలో ప్రత్యేకంగా ప్రసంగిస్తూ, చట్టాన్ని ఎచ్చిన్నంచేయ ప్రయత్నించిన వారిపై కటినచర్యలు గైకొనడానికి తాము వెనుదీయబోమని (ప్రకటించారు. (యు. ఎన్. ఐ)

బహుముఖ ప్రజ్ఞా ధురీణుడు నెహ్రూ

పార్లమెంటు సెంట్రల్ హాల్ సభ జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 15: ఆదర్శవాది, వేత్త, కళాకారుడు, రచయిత, విస్తృతకారుడు, స్వాప్నికుడు, మానవతావాది, రాజకీయ చతురుడు ఒకటేమిటి బహుముఖ ప్రజ్ఞావిశారదుడైన వ్యక్తి యనెహ్రూకునివ్వాల్సిన పార్లమెంటు సెంట్రల్ హాల్ సభలో సభ్యులు, నాయకులు సభాపతి జోహార్లర్పించారు. సమావేశానికి సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాని ఇందిరాగాంధి హాజరైయినారు.

నెహ్రూకు జోహార్లు అర్పించిన వారిలో క్రియుతులు మొరార్జీదేశాయ్, ఆచార్యకృపలానీ, జగజ్జీవనరామ్, జోషి, సురేంద్రనాథ్‌ద్వివేది, జగన్నాథరావుజోషి, గంగాశరణ్ శర్మ, వి. కె. కృష్ణమూర్తి, ఇతరులు మొదలగు వారున్నారు.

ఉపన్యాసకులంతా కూడా ప్రధాని నెహ్రూను స్తుతిస్తూ ఆయనకు జోహార్లర్పించేందుకు ముఖ్యంగా చేయవలసినది దేశాన్ని ఐక్యంగా సంఘటితంగా వుంచే కృషి చేయాలని తీర్మానించారు.

దేశాన్ని మానవత్వాన్ని కూడా యింతగా సేవించి తరించినవారు ప్రపంచ చరిత్రలోనే అరుదు అని శ్రీ మొరార్జీదేశాయ్ జోహార్లర్పించారు.

ఆచార్య జె. బి. కృపలానీ మాట్లాడుతూ నెహ్రూ తెలివైన సంకీర్ణసంగల వ్యక్తి అని, ఆయన ఆనేక కలలు కన్నాడని అన్నీ నెరవేరాయా? లేదా? అన్న ప్రశ్నయే తనను నరకనేదిస్తూ వుంటుంది అని పేర్కొన్నారు.

———:o:———

హిందీలో తంతి సౌకర్యం

ఆంధ్ర సర్కిల్‌లో వినియోగంతక్కువని వెల్లడి

హైదరాబాద్, నవంబరు 15 : హిందీలో (నాగరిలిపి) టెలిగ్రాములు ఇవ్వటానికి, అందుకొనటానికి ఏర్పాటయిన సౌకర్యం ఆంధ్ర పోస్టల్ సర్కిల్‌లో సరిగా వినియోగించుకొనబడటంలేదు అని సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ డి. ఎస్. రామచందాని నిన్న ఇక్కడ జరిగిన తంతిశాఖాధికారుల వార్షికోత్సవాల సందర్భంగా విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

సర్కిలు మొత్తంమీద సగటున రోజుకు పంపించే హిందీటెలిగ్రాములు 3 మాత్రమే అనీ, వచ్చే హిందీ టెలిగ్రాములు 4 అని ఆయన చెప్పారు.

మద్రాసు—విజయవాడ—హైదరాబాద్ మధ్య కో—యాక్సియల్ కేబిల్స్ ఏర్పాటు కావటానికి 3 సంవత్సరాలు పట్టగలదని కూడా ఆయన తెలిపారు.

స్థానిక అవసరాలను బట్టి కార్యక్రమాల తయారీ

భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలకు

శాసనమండలి అధ్యక్షుడు రంగారెడ్డిహితవు

విజయవాడ, నవంబరు 15 : ఉదాత్తమైన ఆశయాలతో మహత్తరమైన దేశాభ్యుదయ కార్యక్రమం సాధించేందుకు పండిత నెహ్రూ స్థాపించిన భారత సేవక్ సమాజ ఆంధ్రప్రదేశ కావటానికి స్థానిక కార్యకర్తలు పెద్ద పెద్ద కార్యక్రమాలు అనేకం చేపట్టటం కన్నా, స్థానిక పరిస్థితులు, అవసరాలు, ప్రజల సహకారం మొదలగువాటికి తగినట్టుగా కార్యక్రమాలు రూపొందించి జయప్రదంగా నిర్వహించాలి అని నిన్న సాయంత్రం యిక్కడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో కృష్ణా జిల్లా, విజయవాడ పట్టణ భారత్ సేవక్ సమాజ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షతవహించి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఉద్బోధించారు.

పెద్ద కార్యక్రమాలు అనేకం చేపట్టటంవల్ల తప్పులు చేసే అవకాశం వుంటుందని, అని భారత సేవక్ సమాజ గౌరవ ప్రధాన్యలకే తెల్పి అని ఆయన హెచ్చరించారు.

పండిత నెహ్రూ 80 వ జన్మదినోత్సవం కూడా నవంబర్ 14 నాడు జరుపుకుంటున్న సందర్భంగా ప్రసంగిస్తూ, రాజకీయంగా ప్రజాస్వామ్యం, ఆర్థికంగా సామ్యవాదం లక్ష్యాలుగా శ్రీ నెహ్రూ ప్రణాళికాబద్ధమైన ప్రగతి సాధించాలని అనేక సంస్థలు స్థాపించి, ఎన్నో వ్యవస్థలు రూపొందించారని, దేశంలో తొలిసారి రాజ్యం, అంతర్జాతీయంగా అలీనవిధానం రూపొందించి, మానవాళికి మార్గదర్శకుడయ్యాడు శ్రీ నెహ్రూ అని ఆయన తమ జోహార్లు సమర్పించారు.

ప్రారంభోత్సవం చేస్తూ, మాజీమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రసంగిస్తూ, దేశాభ్యున్నతికి తోడ్పడే ప్రజాసేవా కార్యక్రమాలు చేబట్టి భారత్ సేవక్ సమాజం చేపట్టవచ్చు నన్నారు.

శ్రీ వార్ల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, కార్యకర్తలకు దీనదళత కల్పించినప్పుడే వారు నిజమైన ప్రజాసేవ చేయకల్గుతారన్నారు.

విజయవాడ పురపాలకసంఘ మాజీ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. బుద్దూస్ ప్రసంగిస్తూ, భారత్ సేవక్ సమాజ ఒక సహోదర భావంతో ఒకే కుటుంబంగా గ్రామ గ్రామానికి విస్తరించాలి అని హెచ్చరించారు.

శ్రీ పట్టాభి వెంకటనుబ్బారావు ప్రసంగిస్తూ, పండిత నెహ్రూ ఆశయాలను, సిద్ధాంతాలను వివిధగా ప్రచారం చేస్తూ, సంఘ శ్రేయస్సు సాధించాలి అని ప్రబోధించారు.

కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ గూడూరి సమర్పించారు. శ్రీ రంగారెడ్డికి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ ఇపటూరి కోటేశ్వరరావు, శ్రీ ఎం.ఆర్.అప్పారావుకు స్వాగతపత్రం సమర్పించారు. దంటు కృష్ణమూర్తి రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, ఉత్తరప్రదేశ్ గవర్నరు, లోకసభ స్పీకర్, డా. కె. ఎల్. రావు మొదలగు ప్రముఖులనుండి వచ్చిన సందేశాలను నిమిషించారు.

శ్రీ సి.శివరామకృష్ణ భారత సేవక్‌సమాజ ఆశయాలను ప్రకటించి తాము ఛిన్నిలో భారత్ సేవక్ సమాజ శిక్షణ పొందినవాటి అనుభవాలను వివరించారు. విజయవాడ పట్టణ భారత సేవక్ సమాజ అధ్యక్షులు శ్రీ సుంకర కనకారావు విజయవాడ పట్టణంలో చేయ సంకల్పించిన కార్యక్రమాన్ని వివరించారు.

శ్రీ కె. సంజీవరావు ప్రార్థన గీతంతో ప్రారంభమయిన ఈ కార్యక్రమం విజయవాడ పట్టణ భారత్ సేవక్ సంఘ కార్యదర్శి శ్రీ కానూరి శివాజీరావు వందన సమర్పణతో ముగిసింది.

ఈ సందర్భంలో శ్రీ కాళిదాసు కోటేశ్వరరావు బృందం (తెనాలి) వారు కృష్ణాగౌరవ అనే బృందావనం నాటకాన్ని రసవంతంగా ప్రదర్శించారు.

శ్రీ రంగారెడ్డి గౌరవార్థం శ్రీ సుంకర కనకారావు తమ గృహంలో నిన్న రాత్రి భోజన విందు చేశారు.

'రక్షణ' మంత్రికి సభాపతి 'రక్షణ'

ప్రశ్నోత్తరాలలో భాషా వివాదం వద్దని మనవి

న్యూఢిల్లీ, నవంబరు 15 : రక్షణ వ్యవహారాలు భాషా వివాదాలన్నా ముఖ్యమైనవి అని లోకసభలో సభాపతి శ్రీ సంజీవరెడ్డి నిన్న ఇరువురు ఎన్.ఎస్.పి. సభ్యులను మందలించటం జరిగింది.

తమ ప్రశ్నలకు హిందీలోకి స్వరణ్‌సింగ్ జవాబు చెప్పాలని వీరు కోరారు. శ్రీ స్వరణ్‌సింగ్ ఇంగ్లీష్‌లో జవాబు చెప్పకోగా వీరు అడ్డు తగిలారు. శ్రీ స్వరణ్‌సింగ్ "ఇటువంటి ప్రవర్తనవల్ల హిందీకేమీ ఉపకారం జరుగదనిమాత్రంతంలోనూ" అన్నారు.

శ్రీ శివచరణలాల్ వేసిన ప్రశ్నకు రక్షణమంత్రి జవాబు చెప్పగా కొందరు సభ్యులు హిందీలోనే జవాబు కావాలని అరిచారు. "నా ఇష్టం మీరు భాషను నేడు ఎన్నుకుంటా"నని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. దానిపై సభాపతి తాము మంత్రిపై భాషను విధించలేనని హిందీ ఇంగ్లీషులలో ఒకదానిని ఆయన మాట్లాడవచ్చును అన్నారు. అవసరంగా భాషా వివాదాన్ని రేపవద్దని కూడా ఆయన అన్నారు.

———:o:———

పాకిస్తాన్‌లో తాజా పరిస్థితి

ఢిల్లీ అధికారులకు భారత హైకమీషనర్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 15 : ఇస్లామాబాదులోని భారత్ హైకమిషనర్ శ్రీ ఎస్. సేన్ నిన్న విమానంలో ఇక్కడకు వచ్చి, విదేశీ వ్యవహారాశాఖ అధికారులతో సమాలోచనలు జరిపారు. పాకిస్తాన్‌లో మారుతూన్న కలిగిన పరిణామాలను ఆయన వివరించినట్లు తెలిసింది.

శ్రీ సేన్ ఈరాత్రి కరాచీకి బయలుదేరి వెళ్లారు.

దుర్భిక్షం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో 30 నుంచి 70 శాతం పంటనష్టం

లోకసభలో కేంద్ర మంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రత్యేకవార్త)

న్యూఢిల్లీ, నవంబరు 14 : ఆంధ్రప్రదేశ్‌లో లోటుపాటు అనేక ప్రాంతాలలో సంభవించిన దుర్భిక్షం వలన 30 నుండి 70 శాతంవరకు పంటలకు నష్టం కలిగినట్లు కేంద్ర ఆహార వ్యవసాయ సహకారమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న లోకసభలో శ్రీ రత్నారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

దుర్భిక్ష పరిస్థితిని గురించి పరిశీలన జరపటానికై ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన కేంద్ర బృందంవారు ఎచ్చే సూత్రపరికి 12.5 కోట్ల రూపాయలు సహాయ కార్యక్రమాలకై, రాష్ట్రానికి మంజూరు చేయాలని సిఫార్సు చేసినట్లుగూడా మంత్రి చెప్పారు.

ఇదిగాక ప్రణాళికా ఖర్చు, ప్రణాళికేతర ఖర్చులోనుండి రాష్ట్ర ప్రభుత్వం దుర్భిక్ష సహాయ కార్యక్రమాలకై 5.5 కోట్ల రూపాయలు ఖర్చు చేయటానికి వీలున్నది.

కేంద్ర పరిశీలక బృందం సిఫార్సు చేసిన 12.5 కోట్ల రూపాయలలో 7.5 కోట్ల రూపాయలు అప్పుడే రాష్ట్రప్రభుత్వానికి మంజూరు చేసినట్లు శ్రీ నిజలింగప్ప తెలిపారు.

మరొక ప్రశ్నకు సహాయమంత్రి సమాధానం చెబుతూ, రాష్ట్రప్రభుత్వం అందజేసిన సమాచారంబట్టి, దాదాపు అన్నిజిల్లాలు దుర్భిక్షానికి గురియైనట్లు తెలిసారు.

ఈ సంవత్సరం 9 రాష్ట్రాలలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. కేంద్ర పరిశీలక బృందాల సిఫార్సుల ప్రకారం రాష్ట్రాలకు సహాయం అందజేస్తున్నట్లు శ్రీ నిజలింగప్ప వివరించారు.

———:o:———

"జోండ్-6" చంద్రమండల భ్రమణం పూర్తి ఐనట్లు వెల్లడి

మాంచెస్టర్, నవంబరు 15 : రష్యా అంతరిక్షంలోకి ప్రయోగించిన 'జోండ్—6, చంద్రమండలం చుట్టూ రోదసిలో పరిభ్రమించి తిరిగి భూమికి ప్రయాణం చేస్తున్నట్లు లండన్‌లోని జోడ్రేల్ బ్యాంక్ పరిశోధనాలయం భావిస్తున్నది.

చంద్రమండలానికి వెయ్యి రెండు వేల మైళ్ల దూరం దాకా ఈ వ్యోమ నౌక కక్ష్యలో వెళ్లినట్లు, ఈ పరిశోధనాలయం భావిస్తున్నది. ఈ 'జాండ్—6' లో నుంచి రెండు కంటధ్వనులు వినవచ్చాయని అనిబహుశా టేప్ రికార్డులై ఉంటాయి అని జోడ్రేల్ బ్యాంక్ శాస్త్రవేత్త అధికారి శ్రీ బెర్నార్డ్ లోవెల్ ప్రకటించారు.

రష్యా ధృవీకరణ

మాస్కో, నవంబరు 15 : ఆదివారంనాడు తాము ప్రయోగించిన జాండ్—6 ఉపగ్రహం నిన్న చంద్రునిచుట్టూ పరిభ్రమించినట్లు సోవియట్ యూనియన్ ధృవీకరించింది.

జాండ్—6 చంద్రభ్రమణం అనంతరం భూమికి తిరిగి రాగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

చంద్రమండలంచుట్టూగల పరిస్థితిని జాండ్—6 ఉపగ్రహం పరిశీలించినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ పేర్కొన్నది.

చంద్రమండలానికి ప్రయాణం చేసే వ్యోమగాములు ఎదుర్కొనవలసిన కాస్మిక్ కిరణాల తీవ్రతపై యీ పరిశోధన జరిగినట్లు భావిస్తున్నారు.

చంద్రమండలానికి 2420 కిలోమీటర్ల దూరంగా జాండ్—6 ప్రయాణం చేసింది.

చంద్రమండలానికి మానవులను పంపే కార్యక్రమంలో జాండ్—6 ప్రయోగం ముఖ్యమైనదని పరిశీలకులు భావిస్తున్నారు.

కృష్ణాజిల్లాలో 2 కోట్ల పంట నష్టం

వ్యవసాయ శాఖాధికారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

బందరు, నవంబరు 15 : లూర్పు కృష్ణాలో ఈ నెల మొదటి వారంలో వచ్చిన తుఫానువల్ల 380342 క్వింటాల్సు వరిపంట నష్టంయిందని, ఇందులో ఐ.ఆర్. 8రకంవరి 39340 క్వింటాల్స్ చేరి ఉన్నదని, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. సత్యనారాయణ 'ఆంధ్రపత్రిక' విలేఖరితో చెప్పారు.

ఈ పంట విలువ రు. 1 కోటి 90 లక్షల వరకు ఉంటుంది.

13659 ఎకరాలకు ఎక్కువ దెబ్బ కగిలి 75767 క్వింటాల్సు నష్టమైనదని, పాక్షికంగా 175545 ఎకరాలు దెబ్బతిన్నవని, ఇందులో 265235 క్వింటాల్స్ వంట కొంత వరకు నష్టమైనదనీ ఇదిగాక ఐ.ఆర్. 8 రకం 39340 క్వింటాల్సు వరకు దెబ్బ తిన్నదని ఆయన అన్నారు. ఇవి బందరు, బంటుమిల్లి, అవనిగడ్డ, మొవ్వ, గుడివాడ, కైకలూరు, మండవల్లి బ్లాకులకు చెందినవని ఆ అధికారి చెప్పారు.

ఐ.ఆర్. 8 కోత కోయకుండా ఉన్న భూములలో అలస్యంగా కోతలు జరుగుచుగాన ఎకరానికి సుమారు 5 నుండి 6 క్వింటాల్స్ రెల్లుగా రాలి వచ్చునని, కోసిన తరువాత పనిమీద ఉన్న పైరు మొలకవల్ల రెల్లుగా రాలి ఎకరాకు 4 నుండి 5 క్వింటాల్స్ దిగుబడి తగ్గవచ్చునని ఆయన అన్నారు.

ఐ.ఆర్. 8, బసంగి కోసిన తరువాత వేసిన 6700 ఎకరాల్లో అవరాలు పూర్తిగా కొట్టుకుపోయినట్లేనని కూడా ఈ అధికారి వివరించారు.

———:o:———

తంతి తపాలా ఉద్యోగులపై చర్య

ఉపసంహారానికి మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబరు 15 : గత సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగిన మందకొడిగా పని సాగించు ఉద్యమం సందర్భంగా తంతి, తపాలా శాఖలో 200 మంది వ్యక్తులపై చర్య తీసుకొనడం జరిగిందని, ఆ చర్యలను ఉపసంహరించుకునే సమస్యే లేదని కమ్యూనికేషన్లు శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నిన్న లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ వేణిశంకర్ కర్మ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఏ ఉద్యోగ అయినా తన విధిని నిర్వహించకుండా ప్రజలను చికాకు పెట్టినట్లయితే ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఆ ఉద్యోగిపై చర్యను తీసుకుకోవలసివున్నదన్నారు.

ఉద్యోగుల పట్ల సానుభూతిని చూపాలన్న ప్రతిపక్షాల విజ్ఞప్తిని గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాల పట్ల తామే సానుభూతితో వున్నామన్నభావాన్ని కల్గించడానికి ప్రతిపక్షాలు యత్నిస్తున్నాయని నిజానికి ఉద్యోగుల ప్రయోజనాల రక్షణే ప్రభుత్వ ముఖ్యకర్తవ్యమని అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగిన అనుబంధ ప్రశ్నకు శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ నవ్వేమేసిన 123000 మందిలో 1100 మందిపైనే చర్యతీసుకోడాన్నిబట్టి ప్రభుత్వం ఎంత ఉదారంగా వున్నదో ఆలోచించవచ్చునన్నారు.

నెహ్రూ పార్కులో 79 కొత్త మొక్కలు

ప్రధాని ప్రభృతులు నాటిన వైనం

న్యూఢిల్లీ, నవంబర్ 15 : బాలల దినోత్సవం ప్రారంభ సూచకంగా నిన్న న్యూఢిల్లీలోని నెహ్రూ పార్కులో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ లదితర ప్రముఖులు 79 మొక్కలు నాటారు. శ్రీ నెహ్రూ 79 వ జయంతి స్మారకంగా ఈ 79 మొక్కలు నాటడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పిల్లలనుద్దేశించి ప్రసంగిస్తూ, ఈ కొత్త మొక్కలను తమ స్వంత లోటర్లో మొక్కలనాటి పెంచుకోవలసిందని పిల్లలను కోరారు.

న్యూఢిల్లీ పురపాలక కమిటీ నిర్వహిస్తున్న స్టాళ్లకు చెందిన 15 వేలమంది బాలబాలికలు ప్రదర్శించిన సంగీత, నృత్య నాటక ప్రదర్శనలను ప్రధాని, దేశీయాంగమంత్రి, ఇతరులు తిలకించారు.

———:o:———

ఆలపాడువద్ద రైల్వే గేటుకు లారీ ఢీ: ఒకరి మృతి

ఆకీడు, నవంబరు 15 : ఆలపాడు రైల్వే గేటుకు ఒక లారీ ఢీకొనగా ఒకరు మృతి చెందారు. గత రాత్రి పదిగంటలకు కైకలూరు నుంచి ఆకీడు వచ్చుచున్న ఒకలారీ ఆలపాడు రైల్వే వెనక క్రాసింగ్‌గేటుకు ఢీకొంది. సైట్ పెట్రోల్‌కు వెంచిన ఇద్దరు వ్యక్తులకు గాయాలు తగలగా అందులోని ఒకరు మృతి చెందారు. రెండవ వ్యక్తను ఆస్పిటల్‌లో చేర్చబడ్డారు. గుడివాడనుంచి ఆకీడు వస్తోన్నదు బ్రేయిన్‌లో ఆ పనిపోయినట్లు జీపులో ఆకీడు తీసుకొనివచ్చారు. గేటు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదస్థలంనుంచి 2 మైళ్ల దూరంలోనున్న ఆకీడు హైస్కూల్ వద్ద కారుని పదిలి డ్రైవరు పరారయినాడు ఈ విషయం తెలిసిన వెంటనే కైకలూరు ఎ. డబ్ల్యు. డి. శ్రీ పి. డి. కె. మూర్తి, ఎ.పి.డబ్ల్యు. ఎ. శ్రీ లక్ష్మయ్య ప్రమాద స్థలానికి నెల్లి లారీని ఆకీడు పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. భీమవరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి.కొండలరావు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

అమెరికాతో ప్రత్యక్ష పోరుకల్పించవద్దు

నాసర్ కురష్యా హెచ్చరిక: ఇజ్రేల్‌తో అరబ్ రాజ్యాల సంఘర్షణలపై మాస్కో వైఖరి

(బ్రస్సెల్స్, నవంబర్ 15:

ఇజ్రేల్‌తో అరబ్ యుద్ధానికి దిగి, అమెరికాతో రష్యాకు ప్రత్యక్ష సంఘర్షణను తెచ్చిపెట్టవద్దని ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు మాస్కో హెచ్చరిక చేసింది.

అరబ్ రాజ్యాలకు ఇజ్రేల్‌కు మధ్య నిర్వహించిన ఉద్రిక్తత మూలంగా సూడుజకాలువ పొడవునా సంఘర్షణలు ఎక్కువ అయినమీదట క్రెమ్లిన్ ఇటీవల ఈ హెచ్చరిక చేసిందని దవుత్యవర్గాలవారు తెలియజేశారు.

రానున్న మాసాలలో ఇతోధికంగా సైనిక ఉన్న సహాయం లభింపజేయడానికి, ఈక్షణ సదుపాయాలు సమకూర్చడానికి అధ్యక్షుడు శ్రీ నాసర్‌కు రష్యా వాగ్దానం చేసినట్లు తెలియవచ్చింది.

అయితే నేరుగా యుద్ధానికి తమదేశం సిద్ధంగా లేదనీ, భారీసంఘర్షణకు దారితీసే పరిస్థితిని సహించేది లేదనీకూడా క్రెమ్లిన్ శ్రీ నాసర్‌కు స్పష్టం చేసింది.

అయినప్పటికీ తన అరబ్ మిత్రులకు, దవుత్యరీత్యా కొంత విజయం సాధించేందుకు ఇజ్రేల్‌పై విరిగిన ఒత్తిడి తీసుకురాగలనని గప్పా మాట ఇచ్చింది.

అంతర్గాములు, రాకెట్‌వాహక క్రూయిజర్లు, డెస్ట్రాయర్లుసహా పదిన్నపైన రష్యన్ నౌకాదళాలు ఆ ప్రాంతంలో తిరుగుతూండటం, ఇజ్రేల్‌వద్దనుంచి కొన్ని మిసైలు యింపు సదుపాయాలు పొందించేందుకు రష్యా తెస్తున్న ఒత్తిడిలో భాగమని అనుకుంటున్నారు.



మద్రాసునందు ఆతిమూత్ర వ్యాధిగ్రస్తులకు !!
"ఈ నడవకాళ్లమును పోగొట్టకొనవలదు"
వంచదార, వరి అన్నం నిషేధం లేదు.
అతిమూత్రవ్యాధి (డయాబిటిస్) వంశపారంపర్య చికిత్సలతో నయం చేయుటలో ఇండియా అంతటా పేరుగాంచియున్న శ్రీ ఎస్. ఎం. భార్గి, ప్రస్తుతం మద్రాసునందు కొంతకాలం మకాం చేయుచున్నారు. వారిలో సంప్రదించిన కొద్ది మోతాదుల మందులతోనే, మూతలోన్నాదాము, బలము పొందగలరు.
రూము నం. 115, హోటల్ విక్టోరియా, ఎగ్మూర్ రైల్వే స్టేషన్ ఎదుట, మద్రాసు—8. ఫోన్: 82191.
సంప్రదించువేళలు : ఉ: 9 నుండి 1 గం: వరకు సా: 4 నుండి 7 గం: వరకు.
ఆదివారములందు కూడా సంప్రదింపవచ్చును.
హెడ్ ఆఫీసు : హైదరాబాదు-23 (ఆం. ప్ర.)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ. 1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు: ఉ 6.40 8.00 మ. 1.30, సా. 6.00 రా 8.00

ఆదివారం, నవంబరు 17

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమర వాణి 7.45 సుప్రభాతమాల 7.55 సూక్తి ముక్తావళి 8.30 ఎస్. వినాకపాణి.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 "పెద్దక్కయ్య."

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యాపారాంశాలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 గానమధుర 8.15 పుస్తక సమీక్ష 8.25 ఎస్. నభిని 8.30 మీరు కోరిన పాటలు 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 వేణువు 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.55 నుండి రా. 10.40 వరకు

283 మీ.

మ. 2.00 చిత్రపటీ 2.20 సుగమ సంగీత 2.30 బచ్చోంకేలిలు.

రా. 8.00 నర్తనం 8.30 శాస్త్రీయ సంగీత 9.00 చిత్రపటీ 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 యువవాణి 3.00 "పెద్దక్కయ్య"

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గాంధిజీ సేవ 6.45 సరసవినోదిని 7.15 పంచదీపాలు 7.45 వాద్య చిత్రం 8.15 పిల్లల సంగీతం 8.30 సజాకత్‌అలీఖాన్, నరహమత్ అలీఖాన్, 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 హైదరాబ

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. కార్తీక బ. ఏకాదశి :

1968 సం. నవంబరు 16 శనివారం బ : ఏకాదశి. రా. 1.16, ఉత్తర: సా. 7.54, వర్జ్యం: రా. 3.52 మొదలు 5.23 వరకు,

1968 సం. నవంబరు 17 ఆదివారం ఆది : ద్వాదశి : రా. 11.10, హస్త: సా. 6.39, వర్జ్యం: రా. 2.00 మొదలు 3.28 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
నరయణము పరమ ధర్మసథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. కార్తీక బ. ఏకాదశి: శనివారం

వెనుకబడిన ప్రాంతాలపై శ్రద్ధ

—:o:—

దేశంలో వెనుకబడిఉన్న ప్రాంతాల అభివృద్ధివల్ల శ్రద్ధ వహించడానికి నాల్గవ ప్రణాళికలో శ్రద్ధ వహించడం జరుగుతుందని ఇటీవల లోకసభలో విదేశ వ్యవహారాల సహాయ మంత్రి ప్రకటించిఉన్నారు. అయితే ఆ అభివృద్ధి సాధించే పద్ధతిని గురించి ప్రణాళికా సంఘం తాలూకు ఒక సంఘం ఇంకా మాస్తున్నది గనుక, ఆ అభివృద్ధి సాధన పద్ధతి వ్యవహారాలను గురించి ఇంకా ఎవరు గాని ఏమీ చెప్పలేనిస్థితి అద్భుతసిద్ధమై ఊరుకొంటున్నది. కాని ప్రణాళికా నిర్దేశాలు, ఇంకా ఇతరులు, ఆఖరికి శ్రీ భగత్ చెబుతూ ఉన్నదాన్నిబట్టి నాల్గవ ప్రణాళికలో కొత్త పారిశ్రామిక పథకాలు ఏమి చేపట్టరని విదితం అవుతున్నప్పుడు, మూడుప్రణాళికలలోను పూర్తిగాక మిగిలిఉన్న ప్రాజెక్టులను పూర్తి చెయ్యడమే నాల్గవ ప్రణాళికయొక్క ప్రధాన కార్యక్రమం అయినప్పుడు, దేశంలో వెనుకబడి ఉన్నప్రాంతాల అభివృద్ధికి జరగగల కృషియొక్క స్వరూపం ఎట్లా ఉంటుందో తెలియడం నిజంగా చిక్కుగానే తయారవుతున్నది.

అంతేగాక నాల్గవ ప్రణాళిక స్వరూప స్వభావాలు పూర్తిగా తేలేవేళకు, దాని స్వరూపం ఎట్లా ఉంటుందో తెలియదు. విదేశాలనుంచి సహాయం రావడం ఇప్పుడు కొంత కష్టం అని, అందువల్ల ప్రణాళిక ఏవిధంగా ఉంటుందో ఇప్పుడు చెప్పడం కష్టం అని అంతా అంగీకరిస్తూనే ఉన్నారు కాబట్టి ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయం కూడా ఒక విధంగా ఆలోచిస్తే వెనుకబడేట్లే కనిపిస్తున్నదే కాని ముందుకు వచ్చే లక్షణం ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో కనిపించడం లేదు.

అసలు ప్రణాళికా పద్ధతి అభివృద్ధిలో ఈ రకమైన అవ్యవస్థ ఎందుకు ఏర్పడవలసి వచ్చిందో తెలియడం కష్టం. ఇందుకు సిద్ధాంత జాడ్యం కొంతకారణం కావచ్చు. తత్ఫలితం అనుకున్న కార్యక్రమాలు అనుకున్నట్లు కుదిరి రాకపోవడం ఇంకో కారణం కావచ్చు. ఎందుచేత నంటే సిద్ధాంత జాడ్యంవలన ప్రభుత్వ రంగం పెంపకం అధికం అయి, దేశానికి అవసరం ఉన్న అవసరం లేని పరిశ్రమలు నెలకొల్పబడి, అవి సరిగ్గా పని చెయ్యక కుంటుపడిపోవడం సిద్ధాంతి వ్యామోహం మూలంగా జరిగిన పని అనే చెప్పవలసిఉంది. ఇటీవల బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను గురించి కొంతమంది పెద్దలుచేస్తున్న వ్యాఖ్యానాలను ఇప్పుడు గమనించవలసిన అవసరం ఉంది. కార్మిక ప్రభుత్వం సిద్ధాంతాలు పిల్లుకొని గాక, దేశవాస్తవికతను గమనించి వ్యవహరించినట్లయితే బ్రిటన్ యొక్క ఆర్థిక పరిస్థితి ఎంతో బాగుండి ఉండేదని ఈ వ్యాఖ్యాతల ఉద్దేశ్యమై గోచరిస్తున్నది. ప్రటన్ విషయంలో ఆ వ్యాఖ్యానం సరియైనా కాకపోయినా, భారతదేశం విషయంలో మాత్రం ఆ మాటను నిర్మొగమాటంగా చెప్పవచ్చు.

ఇటువంటి సిద్ధాంత వ్యామోహంవల్ల దేశం సమ అభివృద్ధిని సాధిద్దామని ప్రణాళికలువేస్తే, అవి అసమ అభివృద్ధికి దారితీశాయి. వాస్తవ పరిస్థితులను గుర్తించి, ఆ పరిస్థితుల ప్రకారం ప్రణాళికలలో ప్రాధాన్యతలు నిర్ణయం అయిఉంటే, కేంద్ర పథకాలక్రింద కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం పెట్టుబడులు కేంద్రీకృతమై, కొన్ని రాష్ట్రాలలో వట్టిపోవలసిన పరిస్థితి ఏర్పడేదికాదు. ఇటువంటి అసమ విషమ స్థితి ఏర్పడుతున్నట్లు కెండవ ప్రణాళిక నాటికే అవగతం అవుతూ వచ్చింది. అప్పుడు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఆవశ్యకం అంటూ కొన్ని సూత్రాలు రచింపబడినాయి కాని అవి అమలుజరిగే పద్ధతి లేదు. ఇందువల్ల ఇప్పుడు ఈ నాల్గవ ప్రణాళిక; అప్పుడు ఇందులోనం ఒక కమిటీ ఏర్పాటు, కమిటీ ఏమో దేశంలో అభివృద్ధి అవసరమైన వెనుకబడిన ప్రాంతాలను గురించే పనికి పూనికి వహిస్తూ ఉండటం, మొదలైన కామాటం అంతా అవసరమైపోయింది. ఇప్పుడు 'ఈ గుర్తింపు'' ఆలోచన విచిత్రమైంది. ఎందుచేత నంటే ఈ సూత్రాలనుబట్టి ఒక వెనుకబడిన ప్రాంతం, అభివృద్ధి ఆవశ్యకమైన వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడుతుంది. ఇప్పుడు వెనుకబడి ఉన్నాము అనుకొంటున్న తెనుకు జరిగిన ప్రణాళికలలో అన్యాయం జరిగింది అనుకొంటున్న రాష్ట్రాల అభిప్రాయాలను ఈ సంఘం వారు గ్రహిస్తారా? లేక ఈ సంఘం తన సొంత సూత్రాల ప్రకారం ఈ ''గుర్తింపు'' కొనసాగిస్తుందా? ఈ మొదలైన ప్రశ్నలకు సమాధానం ఇప్పుడు అవసరం అవుతున్నది. ఈ వ్యవహారంలో ఈ సందిగ్ధ స్థితి, భారత భాగ్య నిర్లేఖల సందిగ్ధ మానసిక స్థితి ప్రతిబింబంగా ఉంది. దేశం బాగుండాలంటే సందిగ్ధత పనికి రాదు. విశదంగా ఆలోచనలు జరిగి, విశదంగా కార్యక్రమాలు కుదిరి, దేశంలో మూడు ప్రణాళికల ఫలితంగా ఏర్పడిన ఆర్థిక అసమ స్థితిని తొలగించడానికి కృషి జరగాలి. అప్పుడు దేశం యొక్క అభివృద్ధి వ్యవహారం సమరసంగా సాగి వెనుకబడిన ప్రాంతాల అభ్యున్నతికి నిజమైన ఆలోచనలు ప్రారంభం కాగల స్థితి ఏర్పడుతుంది.

—:o:—

న్యూఢిల్లీ, నవంబర్ 14 : పండదారమై కంట్రోలులు పూర్తిగా ఎత్తివేసే ప్రతిపాదన ఏదీలేదని లోక్‌సభలో నేడు ఆహార సహాయ మంత్రి శ్రీ ఎ. పి. సింధే లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులు

(1 వ పేజి తరువాయి)

నాల్గవ కలిపి, 69—70 లో ఆదాయ వ్యయాలను ఫైనాన్స్ కమిషన్ మదింపు చేసింది. అయితే 69—70 సంవత్సరానికి తాత్కాలిక లెక్కలను మదింపు చేయటానికి మాత్రమే యీ నిడు శాతాన్ని కలిపారు కాని ఇది కమిషన్ ఖరారు నిర్ణయం కాదు.

నాలుగవ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ప్రకారం, రాజ్యాంగం 275 వ అధికరణ క్రింద 68—69 లో రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీలు వాటాల రూపంలో రు. 440.74 కోట్లు, గ్రాంట్లు రూపంలో రు. 140.61 కోట్లు, మొత్తం 581.35 కోట్లు లభిస్తాయి.

1969 — 70 కి రాష్ట్రాలకు రు. 672.28 కోట్ల మొత్తాన్ని పంచాలని నవీన ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసింది. దీనిలో పన్నులు, డ్యూటీల వాటాలుగా రు. 495.47 కోట్లు, గ్రాంట్లుగా రు. 176.81 కోట్లు ఉంటుంది.

ఆదాయపు పన్ను నికర రాబడి, కేంద్ర ఎక్సైజ్ డ్యూటీలో ఇప్పుడు రాష్ట్రాలకిచ్చే శాతాన్ని ఈ కమిషన్ ఇప్పటి మారిగానే ఉంచింది. ఆదనపు సుంకాలవల్ల వచ్చే నికరాదాయ మదింపే కూడా ప్రస్తుతం నిబంధనల ప్రకారమే జరగవలసి ఉంటుంది.

రద్దుచేసిన రైల్వే ప్రయాణీకుల పన్నుకు బదులుగా ఇప్పుడు గ్రాంటుగా ఇస్తున్న రు. 16.25 కోట్ల మొత్తాన్ని మదింపుచేసే ప్రస్తుత సూత్రాలలో మార్పులు ఏమీ చేయరాదని కమిషన్ సిఫార్సు చేసింది. ఆయా రాష్ట్రాలలోని రైలుమార్గం పొడవును, 66—67 నుంచి మూడేళ్లపాటు రాష్ట్రాలలో ప్రయాణీకుల వల్ల వచ్చిన ఆదాయాన్ని పరిగణలోనికి తీసుకుని సంబంధిత రాష్ట్రాల వాటాలు శాతాలను నిర్ణయించారు.

ఎస్టేట్ డ్యూటీ మదింపుకి సంబంధించి కూడా ప్రస్తుత సూత్రాలలో మార్పులు ఏమీ చేయనక్కరలేదని కమిషన్ సూచించింది.

రాష్ట్రం	రూపాయలు కోట్లలో (69—70)	రూపాయలు కోట్లలో (68—69)
ఆంధ్రప్రదేశ్	37—87—	33—62
అస్సాం	14—29—	12—68
బీహార్	45—32—	41—12
గుజరాత్	27—31—	24—39
హర్యానా	8—94—	7—97
జమ్ము,కాశ్మీర్	7—67—	6—72
కేరళ	19—16—	16—95
మధ్యప్రదేశ్	34—06—	30—02
మద్రాసు	38—88—	34—61
మహారాష్ట్ర	54—97—	51—50
మైసూరు	25—36—	22—52
నాగాలాండ్	5—5 —	
ఒరిస్సా	19—75—	17—46
పంజాబ్	13—07—	11—66
రాజస్థాన్	22—23—	19—72
యు. పి.	73—74—	65—52
పశ్చిమ బెంగాల్	44—41—	39—14

69—70లో రైల్వే ప్రయాణీకుల పన్ను రద్దుకు మారుగాను, ఎస్టేట్ డ్యూటీకోసు వాటాలుగా యిచ్చే మొత్తంలో వివిధ రాష్ట్రాలకు లూ దిగువ పేర్కొన్న శాతం చొరకు సమాయం లభిస్తుంది.

	శాతం (69—70)	శాతం. (68—69)
ఆంధ్రప్రదేశ్	8—56—	9—05
అస్సాం	2—88 —	2—79
బీహార్	10—86—	9—99
గుజరాత్	6—91—	7—11
హర్యానా	2—46—	
జమ్ము, కాశ్మీర్	0—01—	
కేరళ	1—78—	1—85
మధ్యప్రదేశ్	9—92—	9—85
మద్రాసు	5—54—	5—81
మహారాష్ట్ర	9—12—	8—98
మైసూరు	3—83—	3—98
నాగాలాండ్	0—01—	0—01
ఒరిస్సా	2—36—	2—12
పంజాబ్	4—76—	7—43 (అవిభక్త పంజాబ్)
రాజస్థాన్	6—43—	6—40
ఉత్తరప్రదేశ్	19—06—	18—23
పశ్చిమబెంగాల్	5—51—	6—40

ఓవర్ డ్రాఫ్టుల నిరోధానికి చర్యలు

రిజర్వు బ్యాంకులనుంచి రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్టుల నిరోధానికి కమిషన్ అనేక చర్యలు సూచించింది. రాష్ట్ర స్థాయిలో లోటు దారీ ద్రవ్య విధానం పనికిరాదని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్ర ఆంతరంగిక వనరులు, కేంద్రం నుంచి లభించే సహాయ మొత్తాలకు రాష్ట్ర ప్రణాళికలు ఖచ్చితంగా పరిమితమై ఉండాలని కూడా కమిషన్ తెలియజేసింది.

రైల్వే ప్రయాణీకుల పన్ను రద్దుకు మారుగా యిచ్చే గ్రాంట్లు, ఎస్టేట్ డ్యూటీతో యిచ్చే గ్రాంటు మినహా, 1969—70 కి కమిషన్ చేసిన సూచనలు తాత్కాలికమైనవనీ, ఇవి తాత్కాలిక మదింపులపై ఆధారపడినవనీ, ఖరారు నివేదిక దృష్ట్యా వీటిలో ఈ నర్దుబాట్లు చేయవలసి ఉంటుందనీ స్పష్టం చేశారు. అందువల్ల ఈ నివేదిక తన సిఫార్సులను కమిషన్ ఖరారు అభిప్రాయాలుగా భావించరాదని కమిషన్ తెలియజేసింది. పన్నులు, డ్యూటీలు మదింపే సూత్రాలు కూడా తాత్కాలికమైనవేనని కూడా తెలియజేశారు.

తుది నివేదిక ప్రాతిపదికగా తిరిగి సర్దుబాట్లు చేయడానికి లోబడి, 1969—70 మధ్య కాలానికి గాను రాష్ట్రాలకు ఆదాయం పన్ను, ఎక్సయిజు సుంకాలు, గ్రాంట్ల తాత్కాలిక మదింపుకి సంబంధించి ఆర్థిక సంఘం చేసిన తాత్కాలిక సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది.

సంఘం నిర్ణయాలను అమలు జరపడానికి అవసరమైన చర్యలను తీసుకొంటున్నారు. రద్దుచేయబడిన రైల్వే ప్రయాణీకుల వార్షిక పన్ను, ఎస్టేటు సుంకం నికర మొత్తాల స్థానే యిచ్చే గ్రాంట్ల మదింపుకి సంబంధించి సంఘం చేసిన తుది సిఫారసులను కూడా ప్రభుత్వం ఆమోదించింది. ఈ సిఫారసులు 1969 ఏప్రిల్ 1 వ తేదీనుంచి ప్రారంభ మయ్యే అయిదేండ్ల కాలానికి వర్తిస్తాయి.

ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఎస్టేటు సుంకం నికర మొత్తంలో మూడు శాతం కేంద్ర పాలిత ప్రాంతాలకోసం కేంద్రం ఆట్టిపెట్టుకొంటుంది. మిగిలిన మొత్తాన్ని నికర రాష్ట్రాలకు, ఆయా రాష్ట్రాలలోని స్థిరాస్తులు, ఇతర ఆస్తుల నిష్పత్తి ప్రకారం పంచిపెడతారు.

ఓవర్ డ్రాఫ్టుల విషయంలో సంఘం చేసిన సిఫారసులకు సంబంధించి, ఈ సిఫారసులు పెద్ద సంఖ్యమైన సమస్యలను ఉత్పన్నం చేసినందువల్ల ముందుగా వాటిని పరిశీలించవలసి వున్నదని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆదాయం పన్ను, ఎక్సయిజు సుంకాలు, ఎస్టేటుసుంకం, రైలు ప్రయాణీకుల పన్ను స్థానే యిచ్చే గ్రాంట్లు (సహాయ గ్రాంట్లు కాకుండా) మొదలైన వాటి ద్వారా పన్నే వీరు రాష్ట్రాలకు పంపిణీ చేసే మొత్తం ఇప్పటి పన్నుల స్థాయిని బట్టి 495 కోట్ల రూపాయల మేరకు పుంజుకున్నదని అంచనా చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఈ మొత్తం 454 కోట్ల రూపాయలుగా వున్నది.

పన్నే విధానం పంపిణీ చేయదగిన పన్నులు, సుంకాల విషయంలో రెవిన్యూ శాతా క్రింద ఆదాయం అంచనా వేసిన దానికన్నా ఎక్కువ వున్నట్లయితే రాష్ట్రాలు నాటా కూడా నైష్పత్తికంగా ఎక్కువగా వుంటుంది.

అయితే ఆర్థిక సంఘం తాత్కాలిక నివేదికపై ప్రభుత్వం అందజేసిన మెమొరాండంలో ఈ క్రింది విషయాలు వున్నాయి:

''సంఘం తాత్కాలిక నివేదిక ఏకగ్రీవమైనది. పన్నుల పంపిణీకి, గ్రాంట్లకు సంబంధించి సంఘం అన్ని సిఫారసులను ఆమోదించడం జరిగింది. వాటిని అమలు జరపడానికి చర్యలు గైకొనబడుతున్నాయి. ఓవర్ డ్రాఫ్టులకు సంబంధించిన సిఫారసులు చెప్పుకు ముఖ్యమైన సమస్యలను ప్రస్తావించినందువల్ల సంఘం నివేదికపై వెంటనే తీసుకోవలసిన చర్యను తీసుకున్న తర్వాత వీటిని గురించి పరిశీలన జరుగుతుంది.

రద్దు చేయబడిన రైలు ప్రయాణీకుల పన్నుకు బదులు యిచ్చే గ్రాంట్లను యిప్పుడు అమలులోవున్న సమ్మిళిత పరిపాటి సూత్రం ప్రాతిపదికగానే పంచి యిస్తారు. ఎస్టేటు సుంకంలో కేంద్ర పాలిత ప్రాంతాల వాటా రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచబడింది. స్థిరాస్తి మినహా యితర ఆస్తులపై వచ్చే పన్ను నికర మొత్తాన్ని జనాభా ప్రాతిపదికగా మిగిలిన రాష్ట్రాలకు పంచి పెడతారు.

కార్పొరేషన్ పన్నుమినహా ఆదాయంపన్ను ఎక్సయిజుసుంకాలు, జవుళి, పొగాకు, చక్కెరలపై విధించే ఆదనపు ఎక్సయిజు సుంకాలు నికర మొత్తాలను యిప్పుడు వున్న పద్ధతి ప్రకారం పంపిణీ చేస్తారు.

ప్రస్తుతం రాష్ట్రాలకు పాలినా 140.6, కోట్ల రూపాయల మేరకు గ్రాంట్లు లభిస్తున్నాయి. రాష్ట్రాల వారీగా వివరాలు: ఆంధ్ర రూ 13.51 కోట్లు, అస్సాం రూ 16.52 కోట్లు, జమ్ము కాశ్మీర్ రు 6.57 కోట్లు, కేరళ రూ 20.82 కోట్లు, మధ్యప్రదేశ్ రు 2.70 కోట్లు, మద్రాసు రు: 6.84 కోట్లు, మైసూరు రు 20.82 కోట్లు, నాగభూమి రు 7.07 కోట్లు, ఒరిస్సా రు 29.18 కోట్లు, రాజస్థాన్ రు 6.73 కోట్లు, యు. పి. రు 9.85కోట్లు.

1969—70 కాలానికి 176.81కోట్ల రూపాయలను 13 రాష్ట్రాలకు గ్రాంట్లుగా యివ్వాలనివంపు సిఫారసుచేసింది.(రూపాయలు కోట్లలో) ఆంధ్ర 16.81, అస్సాం19.90 బీహార్ 3.42, జమ్ము కాశ్మీర్ 12.02,కేరళ 20.82 మధ్య ప్రదేశ్ 9.36, మద్రాసు 6.84, మైసూరు 20.82, నాగభూమి 10.88, ఒరిస్సా 29.18 రాజస్థాన్ 9.67, యు. పి. 9.85, ప. బెంగాల్ 7.24. ఇంతవరకు గ్రాంట్లకు అర్హత పొందని బీహార్, పశ్చిమ బెంగాల్‌లకు ముప్పుడు గ్రాంట్లు లభిస్తాయి. ఆంధ్ర, అస్సాం, జమ్ము కాశ్మీర్ వంటి ఆరు రాష్ట్రాలకు గతంలోకంటే ఎక్కువ గ్రాంట్లు లభిస్తాయి.

కోటియా గ్రామాలలో ఒరిస్సా కృషి

శ్రీ బి. రాజగోపాలరావు వివరణ

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్నం, నవంబరు 13: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన "కోటియా గ్రామాలలో ఒరిస్సా ప్రభుత్వం తిష్టవేసుకుని పుండా మనే ఉద్దేశ్యంతో అక్కడ తమ పరిపాలనా సిబ్బందిని పోలీసు సిబ్బందిని ఎక్కువ చేసింది.

అక్కడి జనాభాకు ఉచితంగా లియ్యం సంపిపెట్టటము,అనేక ఉచిత జీవిత సదుపాయములను ఒరిస్సా ప్రభుత్వం కల్పిస్తుంది. ఈ విషయం శ్రీ శాడ్డేపల్లి రాజగోపాలరావు శ్రీకాకుళంజిల్లా, కాంగ్రెస్ అధ్యక్షులు ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పారు.

ఒరిస్సా ప్రభుత్వం అనుసరిస్తున్నా ఈ విధానాన్ని ఖండిస్తూ శ్రీ రాజగోపాలరావు ఆంధ్రప్రభుత్వం—ఆంధ్రవారిపాలన వ్యవస్థచు కోటియాగ్రామాలలో విస్తృతంచేసి జిల్లాకలెక్టరును సర్వహక్కులూ ఆయనకు లోబడి విధంగా ఒరిస్సా ప్రభుత్వం అనవసరిస్తున్న కార్యం విఫలం చేయుటమునకు కావలసిన దదముడు కలెక్టరుకు సంజారు చేయవలసి ఉం ఉందన్నారు. ఇలా చేయకపోతే కోటియా గ్రామాల ప్రజలు ఒరిస్సా ప్రభుత్వం మధ్య పెట్టి పథకములో ఒరిస్సారుజారిపోయే ప్రమాదం ఉందన్నారు.

—:o:—

సమితిలో చైనాకు సభ్యత్వం

సర్వ ప్రతినిధి సభకు రష్యా, ఫ్రాన్సుల విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబరు 15: బహుజాతి సమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వమిచ్చి, కొమింటాంగ్ చైనా సభ్యత్వాన్ని రద్దు చేయాలని మొన్న సర్వ ప్రతినిధి సభకు రష్యా, ఫ్రాన్సులు విజ్ఞప్తి చేశాయి.

ఈ మేరకు ప్రతిపాదించబడిన తీర్మానాన్ని సోవియట్ ప్రతినిధి జాకోబ్‌మాలిక్, ఫ్రాంస్ ప్రతినిధి ఆర్మాండ్‌బెర్నార్డ్‌లు బలపరచారు.

మొత్తం చైనా సమ్యలు తిరగతోడే ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తున్నామని వీరు చెప్పారు.

చైనాను కొత్త రాజ్యాంగంగా పరిగణించి సభ్యత్వాలివ్వే విషయాన్ని గుర్తించి పరిశీలించడం ఆమోదితమని, సమితి సభ్యులు స్వల్ప మెజారిటీతో చైనా ప్రాతినిధ్యం సమస్యను నిర్ణయించి వచ్చునని ఈ ప్రతినిధులు పేర్కొన్నారు.

'నాటో' సైన్యాల శక్తి సామర్థ్యాల పెంపు

ఐరోపాలో రష్యా ప్రమాదం దృష్ట్యా అవసరమని మిత్ర కూటమి నిర్ణయం

బ్రస్సెల్స్, నవంబరు 15: రష్యా పిల్లకలిగే ప్రమాదం ఆకస్మాత్తుగా సంభవించే అవకాశాలెక్కువైన దృష్ట్యా నాటో రాజ్యాల ఒప్పందం ప్రకారం సమీకరింపబడివున్న సైన్యాలు ఉనికిని సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేయాలని ముఖ్యమైన అట్లాంటిక్ రాజ్యాల రక్షణ మంత్రులు నిర్దుష్టమైన కార్యక్రమాలు సంకల్పించినట్లు నిన్నటివెల్లడి చేయబడ్డది.

నిన్న జరిగిన రక్షణ మంత్రుల సభలో నాటోకూటమి సైన్యాలకు ఆయుధాలను ఎక్కువ చేయడం మొదలు నాటి సమీకరించటం మొదలగు ప్రధానాంశాల దాకా అనేకమైన సూచనలు కార్యక్రమాలు ప్రకటింప బడ్డాయని నాటో ప్రతినిధి పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఈ ప్రతినిధి గత ఆగస్టులో సోవియట్ యూనియన్ జెకోస్లావేకియాపై దాడి చేసిన తర్వాత నాటో ఏవిధంగా పరిస్థితులను యింతవరకు మదింపు వేసినదీ వివరించారు.

ఇటీవల కాలంలో రష్యా ఎప్పుడు ఏ విధంగా ప్రమాదాన్ని లేగలదు అనేది ఊహింపశక్యం కాకుండా పోయిందని యీ నివేదిక పేర్కొన్నది.

అనూహ్యమైన ఉద్రిక్త వాతావరణం మొకటి ఐరోపాను పరిపీడించి వున్నదని కూడా యీ ప్రతినిధి తమ నివేదికలో పేర్కొన్నారు.

అంటే రష్యా చెకోస్లావేకియాపైచేసిన దాడి నేరుగా నాటోకూటమిపై వుద్దేశించిన దాడిగా నాటోమండలి ఎన్నడూ భావించలేదని కూడ ఆయన స్పష్టం చేశారు. కొత్తగా చేసుకున్న సైనిక పటిష్ఠత కార్యక్రమంలో మధ్యధరా ప్రాంతంలో బ్రిటన్, ఇటలీలు విమాన బలగాన్ని పెంపొందించాలన్న అంశం కూడా వుంది.

అమెరికన్ రక్షణ మంత్రి శ్రీ కారల్ క్లిఫర్డ్ అమెరికా నాటో ఒప్పందంలో అంగీకరించిన కీలక సైన్యాల పటిష్ఠతను సంసిద్ధతను పెంపొందించగలదని నాటో మండలికి హామీ యిచ్చారు.అమెరికా నాటో సైన్యాలలోని త్రివిధ దళాలను పెంపు చేయాలని వాటిశక్తి సామర్థ్యాలను ఎక్కువ చేయాలని నిర్ణయించింది. ఐరోపాలోకీలకమైన సైన్యాల సమీకరణాన్ని పునర్వ్యవస్థీకరించటం వాటి శక్తి సామర్థ్యాలను సమకూర్చి పెంచుట ప్రధాన కార్యక్రమాలు కనుక నాటోమండలి సభ్యులకు ఖర్చులు కూడా ఎక్కువకాగలవని నాటో ప్రతినిధి వివరించారు.

రష్యాకు పరోక్షంగా హెచ్చరికగా వుండే నిమిత్తం నాటోబలాన్ని ఐరోపాలో పెంచాలని నిర్ణయించి కున్నారు.

మరుపిల్లచిట్టి 70వ జన్మదినోత్సవం

27 న జరపటానికి

అహ్వాన సంఘం ఏర్పాటు

విజయవాడ, నవంబరు 15 : కొత్త పేట కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ పిల్లా బుచ్చన్న పాత్రుడు అధ్యక్షతన కాంగ్రెసు కార్యకర్తలు, విజయవాడ పుర ప్రముఖుల సమావేశమై ప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు శ్రీ మరుపిల్ల చిట్టి (ఎం. ఎస్. ఎ.) 70 వ జన్మదినోత్సవం 27—11—68 వ తేదీన అతి వైభవంగా జరిపించటానికి నిశ్చయించారు.

జన్మ దినోత్సవ కార్యక్రమం నిర్వహించటానికి శ్రీ పచ్చి పులుసు వెంకట సుబ్బారావు (అధ్యక్షులు), శ్రీయుతులు కుందేరు సత్యనారాయణ, ఎం. వి. శర్మ, కూనల పూర్ణచంద్రరావు, డి. వి. దాసు, మాజేటి రామమోహనరావు, వల్లూరు పూర్ణచంద్రరావు బస్వా అప్పలస్వామి, పిల్లా బుచ్చన్న పాత్రుడు (ఉపాధ్యక్షులు), శ్రీయుతులు గుడవూడి వెంకటసుబ్బారావు, చింతా సర్వారావు, పీరుపురపు కోటేశ్వరరావు, పోతిన రాములు,కాకర పర్తి వెంకటరత్నం, గ్రంధి రఘునందనరావు, నిమ్మంసెట్టి కనకయ్య, లొఖ్కం కొండలరావు (కార్యదర్శులు), శ్రీ పిల్లా శ్రీరాములు (కోశాధికారి)గా ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

గవర్నర్లకు రాష్ట్రపతి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

కులుగా వ్యవహరిస్తూ మీరు అనేకమైన రాజకీయ, తదితర సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ సందర్భాలలో పరిపూర్ణత చెందిన మీ అనుభవం, మంచిచెడుల నిర్ణయం స్తిమితను ఉపయోగించవలసి వచ్చింది. మీరు ఎదుర్కొనే యిబ్బందులు లేదా సందేహాల నివృత్తికి ఈ సమావేశం తగు అవకాశం కల్పించగలదని నేను ఆశిస్తున్నాను.

అటు వ్యవసాయ రంగంలోను, యిటు పారిశ్రామిక రంగంలోను యిటీవల సంవత్సరాలలో ఏర్పడిన స్థబ్దతనుంచి దేశం కోలుకొన్నదని రాష్ట్రపతి అన్నారు.

ఆహారోత్పత్తిని అధికం చేసినప్పుడు ఆహార ధాన్యాల సేకరణను సమర్థవంతంగా జరిపినప్పుడు సగుమతుల పెంపుదల ద్వారా, దిగుమతుల ప్రత్యామ్నాయం ద్వారాను విదేశీ మారకం పరిస్థితి పటిష్ఠం చేయడానికి దీక్షాయుతమైన కృషి జరిగినప్పుడుదేశాన్ని ఎదుర్కొంటూన్న ఆర్థిక సమస్యలను అధిగమించి పరిష్కరించి వచ్చునని ఆయన చెప్పారు.

హరిజనుల సమస్య

హరిజనులను యితరుల నుంచి వేరు చేసిన అసహనం, ద్వేషం అనే అడ్డంకులను ఛేదించి వాటిని శాశ్వతంగా తొలగించడానికి చిత్తశుద్ధితో కృషి జరుగాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.

ఈ కృషి చేయడానికి మహాత్మాగాంధి శత జయంతి సంవత్సరం కంటే ఉత్తమ మైన సందర్భం లుంకొకటి వుండదని, చరిత్రాత్మకమైన ఈ ఉత్సవం జరుపడంలో గవర్నర్‌లు వ్యక్తిగత అసక్తిని చూపించగలరని తాను ఆశిస్తున్నానని అన్నారు. వరదలు, దుర్భిక్ష పరిస్థితులవల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు ఆయన సానుభూతి ప్రకటించారు.

తాబేలు రోదసీ యాత్ర

మాస్కో, నవంబరు 15: లోగడ చంద్రమండలం చుట్టూతిరిగి భూమికి తిరిగివచ్చిన జుర్క్ వ్యోమనౌక జోండ్—5లో తాబేళ్లను పంపి పంపించామని నేడు రష్యా కాస్మనేత్రలు వెల్లడించారు. ప్రాణాలతో వ్యానంలో యీ విషయం నిరూపింపబడింది

ఎల్.ఐ.సి. ఉద్యోగుల నిరవధిక సమ్మె

డిశంబర్ 5 నుంచి ప్రారంభం: కంప్యూటర్ల ఏర్పాటుకు నిరసనగా

ఆగ్రా, నవంబరు 15: కంప్యూటర్లను ప్రవేశ పెట్టడానికి నిరసనగా జీవిత బీమా సంస్థ (ఎల్. ఐ. సి.) ఉద్యోగులు దేశవ్యాప్తంగా డిశంబర్ 5 నుంచినిరవధిక సమ్మె జరుపుతానిలభిలభారత బీమా ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ సరోజచౌధురి నిన్న ఇక్కడ ప్రకటించారు.

బ్యాలట్ తీసుకున్న తర్వాత సమ్మె నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. దేశంలోని ఉద్యోగులలో 93.03 శాతం మంది సమ్మెకు అనుకూలంగా వోటు చేశారన్నారు.

రెండు నూనె కంపెనీలలో కంప్యూటర్లను పెట్టడంవల్ల సుమారు 40 శాతం మంది ఉద్యోగులు రిట్రెంచ్ చేశారని, అందుచేత ఎల్. ఐ. సి.లో కంప్యూటర్లను పెట్టడంవల్ల ఉద్యోగుల సర్వీసులకు భంగకరంకాదని ప్రభుత్వం చెప్పే వాదనను అంగీకరించే వీలులేదని, నూనె కంపెనీలలోని పరిస్థితియే ఎల్. ఐ. సి.లో కూడా వస్తుందని ఆయన చెప్పారు.

ఒక కంప్యూటర్‌వల్ల 14 వేల మంది ఉద్యోగులు అధికం కాగలరనీ, మూడు కంప్యూటర్లు వెడితే ఉద్యోగులు 41 వేల మందిని తొలగించవచ్చుననీ, ఇక ముందు ఎవరికీ ఉద్యోగం అవకాశం కూడా ఉండదనీ శ్రీ చౌధురిఅన్నారు.

తమ సంఘం 33 కోర్కెలతో సమ్మె నోటీసును అందజేసిందనీ, కంప్యూటర్లు ఏర్పాట్ల పథకం విరమణ, జీతాలెచ్చింపు, డి. ఎ. హెచ్చింపు, వైద్యసదుపాయ సౌకర్యాలు కల్పిం మొదలైనవి వీటిలో పేర్కొన్నారనీ చెప్పారు.

ఎడ్ కార్నెర్
శ్రీ హరి విష్ణు
Gun Law
THE PEOPLE GATHER ROUND MATT AND THE FALLEN GUNMA

గోదావరి గట్టు రోడ్డు వెడల్పు చేసేసమస్య

రాజమండ్రి పురపాలక సంఘం వార్షిక పరిపాలన నివేదికలో వివరణ

రాజమండ్రి, నవంబరు 15: 1865 సంవత్సరంలో రాజమండ్రి మున్సిపాలిటీగా యేర్పడింది. సవర రాష్ట్రంలో అతి పురాతన మైన మున్సిపాలిటీలో ఇదొకటి. వైశాల్యము 4.09 చదరపు మైళ్లు. జనాభా 1961 లెక్కల ప్రకారం 1,30,030 ఇప్పటి అంచనా 1,50,000.

28మంది సాధారణనియోజకవర్గములనుంచి ఎన్నుకోబడ్డ సభ్యులూ— 3 గురు షెడ్యూల్డు కులాలకు కేటాయించబడి ఎన్ను కోబడినవారూ—3 గురు మహిళల కేటాయింపులో ఎన్నికైనవారూ—3 గురు ఆల్డర్మన్లు కాక అధికారయుత సభ్యులు. (శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులలో స్థానికంగా నోటరైనవారూ.)

పట్టణం అన్ని ప్రక్కలకూ బాగా విస్తరిస్తూ ఇండ్లు పెరిగాయి. ప్రకాశం నగర్ గాంధీపురం కొత్తపేట వగైరా ప్రదేశాలను ఇందు కొత్తవని ప్రభుత్వం ప్రకటించింది. కాని ఆ ప్రాంత నివాసస్థులు అభ్యంతరం తెల్పుతూ రిట్లుదాఖలు చేశారు. వాటికి పంచాయతీలు ఏర్పాటులునాయి. రిట్లులో రెండు త్రోసివేయబడ్డాయి.

ప్రస్తుత కౌన్సిలు ఏప్రిల్ మొదటి తేదీన అధికారంలోకి వచ్చింది. పరిపాలన విభాగం: పరిపాలన విభాగం కొరకు ఈ ప్రస్తుత సంవత్సరంలో రు. 1,38,515 లు ఖర్చులుంది. గత సంవత్సరంకంటె రు. 12 వేలు ఎక్కువ. పన్నుల వసూలు చేసే విభాగం కోసం రు. 67297 లు ఖర్చయింది. గత సంవత్సరంకంటే రు. 7 వేలు ఎక్కువ. ఇంజనీరింగు విభాగం చాల పెద్దదే వున్నది. 18.80 కిలో మీటర్ల సిమెంటు రస్తాలూ 48.22 బ్లాకు టాపురోడ్లు 15.90 కి.మీ. మెటలు వీధులూ 40.79 కి.మీ. మట్టివీధులూ వున్నాయి. మొత్తం రోడ్లు 122.97 కి.మీ. వీటి నిర్వహణకు రు. 73946 లు ఖర్చు పెట్టారు. కొత్త రోడ్ల నిర్మాణానికినూ రు. 3,33,851 లు వ్యయ వర్చారు. గత సంవత్సరంకన్నా 1 లక్ష రూపాయలు తక్కువ.

గోదావరి గట్టురోడ్డు వెడల్పు చేయు పథకము రు. 2,65,000 కు మంజూరై రు. 25 వేలు ఖర్చు చేసి వెడల్పు చేసిన తర్వాత, కొత్త రేట్లు ప్రకారం రివైజు చేసి ఎస్టిమేటు తయారు చేయమన్న చీఫ్ ఇంజనీరు తాఖీదులో ఆ రోడ్డు తారు రోడ్డు వేయటం పని ప్రస్తుతం ఆగిపోయి యున్నది. రివైజు చేయబడ్డ అంచనాలో రు. 1,11000 లు ఖర్చు పెరిగింది.

ఈ మున్సిపాలిటీలో నగర మధ్యన వున్న మెయిన్‌రోడ్డు లాటి కొన్ని ప్రధాన రస్తాలు చాల ఇరుకుగా వున్నవి. ఇవి వెడల్పు చేయ వలసియున్నది.

బండ్లు, వాహనాలూ జంతువులపై పన్ను రు. 22687 లు వచ్చింది. గత సంవత్సరంకంటే రు. 4 వేలు తక్కువ.

రహదారీ బంగాలా నిర్వహణ ఖర్చు ఈ సంవత్సరంలో రు. 13228 లు కాగా దీనిపై ఆదాయం రు. 1244 మాత్రమే.

6 సత్రములు మున్సిపాలిటీ ధర్మకర్తృత్వం క్రింద ఉన్నాయి. కొత్త ధర్మాదాయ చట్టం ప్రకారం ఆశాఖకు స్వాధీనం చేయబడ్డాయి.

రాజమండ్రి నగర్ వీధులలో 385 కిరోసిన్ దీపాలూ 1741 విద్యుద్దీపాలూ 115 మెర్క్యూరీ దీపాలూ 624 ట్యూబు లైట్లు వున్నాయి. కిరోసిన్ దీపాలకోసం సంవత్సరానికి ఖర్చు రు. 23,576 లు కాగా విద్యుద్దీపాలు 2480 కి రు. 1,59,941 లు వ్యయ మయింది. ఒక్కొక్క విద్యుద్దీప నిర్వహణకు రు. 64.5 లు ఖర్చయింది. లైటింగు అకౌంటులో రాబడి రు. 2,09,996 వచ్చింది.

ప్రాథమిక విద్య:—మున్సిపల్ ఏరియాలో ప్రాథమిక పాటశాలలో చదువుకునే బాలురు 10,720 + 9969 బాలికలు వున్నట్లు అంచనా వేయబడింది. తమకు అప్పగించబడ్డ ప్రత్యేక పాటశాలలు 23 తో కలిసి మొత్తం మున్సిపాలిటీ 54 ప్రాథమిక పాటశాలలు నిర్వహిస్తోంది. ఇవిగాక మరో 8 స్వంత పాటశాలలు నడుస్తున్నాయి. నిర్బంధ ప్రాథమిక విద్య 1959 నుంచీ అమలులో వున్నది. పిల్లల సగటు హాజరు 80 శాతం వున్నది. మొత్తం 220 మంది ఉపాధ్యాయులు వీటిలో పనిచేస్తున్నారు. ఒక్క ఉపాధ్యాయునికి 44.5 విద్యార్థి నిష్పత్తి వున్నది. తు. 54 లో 33 పాటశాలలకు స్వంత భవనములు ఉన్నాయి. మిగిలినవాటికి రు. 20700 లు అద్దె చెల్లిస్తున్నారు. స్వంత భవనాల నిర్వహణకు రు. 37175లు ఖర్చు అయింది.

సెకండరీ విద్య: మున్సిపాలిటీ ధర్మకర్తృత్వం క్రింద ఉన్నాయి. కొత్త ధర్మాదాయ చట్టం ప్రకారం ఆశాఖకు స్వాధీనం చేయబడ్డాయి.

రాజమండ్రి నగర్ వీధులలో 385 కిరోసిన్ దీపాలూ 1741 విద్యుద్దీపాలూ 115 మెర్క్యూరీ దీపాలూ 624 ట్యూబు లైట్లు వున్నాయి. కిరోసిన్ దీపాలకోసం సంవత్సరానికి ఖర్చు రు. 23,576 లు కాగా విద్యుద్దీపాలు 2480 కి రు. 1,59,941 లు వ్యయ మయింది. ఒక్కొక్క విద్యుద్దీప నిర్వహణకు రు. 64.5 లు ఖర్చయింది. లైటింగు అకౌంటులో రాబడి రు. 2,09,996 వచ్చింది.

ప్రాథమిక విద్య:—మున్సిపల్ ఏరియాలో ప్రాథమిక పాటశాలలో చదువుకునే బాలురు 10,720 + 9969 బాలికలు వున్నట్లు అంచనా వేయబడింది. తమకు అప్పగించబడ్డ ప్రత్యేక పాటశాలలు 23 తో కలిసి మొత్తం మున్సిపాలిటీ 54 ప్రాథమిక పాటశాలలు నిర్వహిస్తోంది. ఇవిగాక మరో 8 స్వంత పాటశాలలు నడుస్తున్నాయి. నిర్బంధ ప్రాథమిక విద్య 1959 నుంచీ అమలులో వున్నది. పిల్లల సగటు హాజరు 80 శాతం వున్నది. మొత్తం 220 మంది ఉపాధ్యాయులు వీటిలో పనిచేస్తున్నారు. ఒక్క ఉపాధ్యాయునికి 44.5 విద్యార్థి నిష్పత్తి వున్నది. తు. 54 లో 33 పాటశాలలకు స్వంత భవనములు ఉన్నాయి. మిగిలినవాటికి రు. 20700 లు అద్దె చెల్లిస్తున్నారు. స్వంత భవనాల నిర్వహణకు రు. 37175లు ఖర్చు అయింది.

సెకండరీ విద్య: మున్సిపాలిటీ 16 సెకండరీ హైయర్ సెకండరీ విద్యాలయాల నిర్వహిస్తున్నది. మొత్తం మున్సిపల్ ఏరియాలో సెకండరీ స్కూల్సు విద్యార్థుల సంఖ్య 10055 మున్సిపల్ సెకండరీ స్కూల్సులో మొత్తం 972 మంది విద్యార్థినులున్నారు. వెనుకబడిన తరగతులవారు 1581, షెడ్యూల్డు కులాలు జాతులవారు 200మంది వున్నారు. ఎస్. ఎస్. ఎల్. సి. హెచ్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరైన వారిలో 63.6 శాతము పరీక్షలలో కృతార్థులైనారు. మొత్తం ఈ 16 స్కూల్సులో 144 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. సెకండరీ పాటశాలల నిర్వహణకు మొత్తం రు. 5,18,306 లు ఖర్చయింది. గత సంవత్సరంకంటే రు. 1,15000హెచ్చు. విద్యార్థులలో [illegible]

శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల సంభవించిన తుఫానుకు సర్వనాశనమై పోయిన కొబ్బరితోటలు దృశ్యం. మొదటి చిత్రంలో రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ ఆర్. పిటలరావు కొబ్బరి తోటలను పరిశీలిస్తున్నారు

చెరకు ధర పెంపు చేయాలి

చోడవరం టాలూకా చెరకు రైతుల అభ్యర్థన

చోడవరం, నవంబరు 15: చోడవరం తాలూకా చెరకుపండిస్తున్నదాన్ని మహాసభ నిజనిర్ణయం బంగాళాఖాతం విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రాజా పిసి సీతారామరాజు అధ్యక్షతను జరిగింది. మహాసభకు ఎం. ఎస్.సి. శ్రీ ఇ. సత్యనారాయణ, కె. కోటపాడు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అవుగడ్డ సత్యన్నారాయణ ఉపాధ్యక్షులు శ్రీ బొడ్డు నారాయణమూర్తి మాడుగుల పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అదినాయుడు ఉపాధ్యక్షులు శ్రీ బందారు కన్నంనాయుడు విశాఖ జిల్లా చెరుకు ఉత్పత్తిదార్ల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ భీశెట్టి అప్పారావు ప్రభృతులు మహాసభలో పాల్గొన్నారు. సభాధ్యక్షులకు కె. కోటపాడు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అవుగడ్డ సత్యనారాయణ పుష్పమాల సమర్పించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రాపేటి రామునాయుడు నాయకులకు సమితి పత్రములు సమర్పించారు. రాష్ట్ర చెరుకు ఉత్పత్తిదార్ల సంఘ తీర్మానం ప్రకారం ధర, రు. 125 లభించేవరకూ, చెరుకు ఉత్పత్తిదారు పట్టుదలతో కృషి చేయవలసినదిగా రైతులకు శ్రీ భీశెట్టి అప్పారావు హెచ్చరించారు. శ్రీ బొడ్డు నారాయణమూర్తి శ్రీ బి. హనుమంతరావు సంఘ అధ్యక్షులు శ్రీ కందర్ప వెంకట రామేశం శ్రీ ఇ. సత్యన్నారాయణ ఇంకా కొంతమంది రైతులు సైమహాసభలో, ధర కిట్టుబాటు విషయములపై ప్రసంగించారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతదేశంలో ప్రయోజేటు మార్కెట్టులో పంచదార ధర పడిపోయిందని రైతు ఫ్యాక్టరికి సరఫరా చేసే చెరకు మంచి చెరకు సరఫరా చేయవలసినదిగానూ ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర టన్నుకు 100 రూపాయలును అంగీకరించడము న్యాయం అని, కిట్టుబాటు ధర విషయం ప్రభుత్వ వారతో సంప్రదించి న్యాయమైన కోర్కెలు కోసము స్వదేశీ శాఖామంత్రి శ్రీ పి. వి. తిమ్మారెడ్డికి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి తెలియజేయగలమని చెరకు ఉత్పత్తి దారుకు హామీ ఇచ్చారు.

తాలూకా చెరకు ఉత్పత్తిదార్ల సంఘము వారు, మిగతి సత్రములో పేర్కొన్న తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించారు.

—:o:—

చెరుకు ధరపై మిల్లులవారి వైఖరి

మంత్రి తిమ్మారెడ్డి ఉత్పత్తిదారుల అభ్యర్థన

విజయవాడ, నవంబరు 15: శ్రీకాకుళం పర్యటన ముగించుకొని విమానంలో హైదరాబాద్ తిరిగి వెడుతున్న రాష్ట్ర స్వదేశీ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిని మొన్న విజయవాడ గన్నవరం విమానాశ్రయం వద్ద ఉయ్యూరు ప్రాంత చెరుకు ఉత్పత్తి దారులు కొందరు శ్రీ ఎం. పద్మనాభరావు నాయకత్వాన కలుసుకొని వినతి పత్రం సమర్పించారు.

ప్రస్తుతం పంచదార మిల్లుల వారిని కూడా ముఖ్యమంత్రి చెరుకు టన్నుకు నిర్ణయించిన ధర 100 రూపాయలు యివ్వటానికి అంగీకరింపజేయాలని అందులో కోరారు.

సుమారు నాలుగైదు సంవత్సరాలనుండి ఉయ్యూరు ప్రాంతంలో పంచదార అధికంగా దిగుబడి అయే 999 రకము చెరుకులో పంచదార దిగుబడి 11 శాతం ఉంటుందని అంచనా వేయబడిందని కాని అనుభవంలో పంచదార దిగుబడి శాతం 9.13 శాతానికి పడి పోయిందని అందుకు కారణం యాంత్రిక సంబంధమైన లోటో లేక అజమాయిషీ లోటో అర్థం కావటం లేదని అందు వల్ల యీ విషయమై తగు వివరణ చేయించాలని ఆ వినతి పత్రంలో అర్థించారు.

కృష్ణా జిల్లాలో పంటల నష్టం గురించి పర్యటించి హైదరాబాదుకు తిరిగి పోతున్న రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి, జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి కూడా అక్కడ వున్నారు.

చాగల్లు ఫ్యాక్టరీ పరిస్థితి ఎలా వుందని మంత్రి తిమ్మారెడ్డి ఆడిగి తెలుసుకున్నారు. అక్కడి చెరుకు రైతు శ్వేరూ టన్నుకు100 రూపాయలు చెల్లిస్తే గాని ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేయటం లేదని ఉయ్యూరు ఫ్యాక్టరీ కూడా యింకా తెరవ లేదని శ్రీ పద్మనాభరావు తెలియజేశారు.

అమలాపురంలో రిక్షాలు తిరుగని స్థితి

అమలాపురం, నవంబరు 14: రిక్షా డ్రైవరు పరమాత్మ వీరన్న (35) నుతికి సంతాపంగా అమలాపురంలో మొన్న రిక్షాలు తిరుగలేదు. నిన్న తిరుగలేదు.

పరమాత్మ వీరన్నను హత్యచేశారన్న అరోపణతో శ్రీ ఎం. రామమూర్తి అందజేసిన రిపోర్టుపై సబ్‌ఇన్స్పెక్టర్ ఏ. పోతురాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి)

ఏలూరు ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరం

1002 ట్యూబెక్టమీలు

ఏలూరు, నవంబరు 15: పశ్చిమ గోదావరి జిల్లా, కుటుంబ నియంత్రణ సంఘం వారి ఆధ్వర్యాన, ఏలూరు హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రిలో నెలరోజులుగా నిర్వహింపబడిన కుటుంబ నియంత్రణ (స్త్రీల శస్త్రచికిత్స) కేంద్రంలో మొత్తం 1002 మంది స్త్రీలకు శస్త్రచికిత్స చేశారు. మొదట ఈ శిబిరంలో 500 మందివరకూ చికిత్స చేయడానికి నిర్ణయించారు. ప్రజలలో ఉత్సాహంవలన, ఈ సంఖ్య 1000కి పెంచబడి, చివరకు ఆ సంఖ్యకు కూడా మించినది. ఈ చికిత్స చేయబడినవారిలో 915 మంది, రు. 100 కు తక్కువ నెలసరి ఆదాయముగల కుటుంబములోనివారు. వీరిలో 93 గురు క్రైస్తవులు, 16 గురు ముస్లిం (స్త్రీలు ఉన్నారు. అధికసంఖ్యాకులు 25, 35 సంవత్సరముల మధ్య వయస్సుగలవారు.

శిబిరం ముగింపు సభకధ్యక్షత వహించిన జిల్లాపరిషదధ్యక్షులు శ్రీ చేగొండి హరిరామ జోగయ్య ఈ శిబిరాన్ని జయప్రదంగా నిర్వహించడంలో సహాయపడిన వైద్య బృందము, అధికారులు, అధికారేతరులందరికీ కృతజ్ఞత తెలిపారు. ఈ శిబిరము జయప్రదమగుటకు ముఖ్యకారణము జిల్లాకలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం జిల్లా చైల్డ్ వేల్ఫేర్ ఫందునుండి, చికిత్సపొందినవారికి యిస్తోంది ఆదనపు పారితోషికమే కారణమని, అందులకు వారికి కృతజ్ఞత తెలిపారు. ముందు ముందు ఈవిధమైన శిబిరాలు పంచాయితీ సమితి స్థాయిలో నిర్వహింపవలసి యున్నదని, అలా నిర్వహించే సమితులకు తమ పరిషత్తునుండి సర్వవిధముల సహాయము చేయుగలవారమని హామీ యిచ్చారు.

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంటు డా. టి. సూర్యప్రకాశరావు శిబిర నిర్వహణ గురించి నివేదిక సమర్పిస్తూ, డా. రాయప్పేశ్వరరావు శిబిరానికి చేసిన సేవను గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. శ్రీ కల్లి రాజారావు కూడా మాట్లాడారు. జిల్లా వైద్య శాఖాధికారి డా. కె. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

—:o:—

రాష్ట్ర అతివాద కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం

విజయవాడ, నవంబరు 15: ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ 11 వ మహాసభ ఖమ్మంజిల్లాలో సమావేశమై, శ్రీ మోటూరు హనుమంతరావును పార్టీ కార్యదర్శిగాను, శ్రీయుతులు నండూరి ప్రసాదరావు, గుంటూరు బాపనయ్య, ఉద్దరాజు రామం, ఎల్. జి. గంగాధరరావుగార్లను రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

205 మంది ప్రతినిధులు హాజరైన యీ మహాసభలో ఎన్నికలలో జరుగబోయే అఖిల భారత మహాసభలకు హాజరయేందుకు 35 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

నవంబరు 6 నుండి 10 వరకు జరిగిన యీ మహాసభలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య, పాలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ ఎం. బసవపున్నయ్య కూడా పాల్గొన్నారని యిక్కడ విడుదల చేయబడిన ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రభుత్వంలో కేంద్రకమిటీ సభ్యులు శ్రీయుతులు ఎస్. వి. పరులేకర్, అలీం, భాగ్ సింగ్‌గారలమరణానికి, రాష్ట్రకమిటీ సభ్యులు శ్రీయుతులు డి. వి. సుబ్బారావు, కె. ఎస్. నరసింహం, డా. పి. రామచంద్రారెడ్డి గారల మరణానికి సంతాప తీర్మానం చేశారు.

నూతన రాష్ట్ర కమిటీలో శ్రీయుతులు మానికొండ సుబ్బారావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి, ఎం. వి. నరసింహారెడ్డి, మేడరమెట్ల సీతారామయ్య, చిర్రావూరి లక్ష్మీనరసయ్య, పరసా సత్యనారాయణ, బద్దెవూడి వెంకటేశ్వరరావు, హోంకార్, యినుగంటి నారాయణరావు, అల్లూరి సత్యనారాయణరాజు, కొరటాల సత్యనారాయణ, జక్కా వెంకయ్య గారలు కూడా సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ పి.సుందరయ్య జెండాను ఆవిష్కరించారు. డా. పై. రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు.

శ్రీయుతులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, గుంటూరు బాపనయ్య, చిర్రావూరి లక్ష్మీ నరసయ్యగారలు ప్రెసీడియం సభ్యులుగా కార్యక్రమం నిర్వహించారు.

నిడదవోలు పట్టణ కాంగ్రెసు సంఘం

కొవ్వూరు, నవంబరు 15: నిడదవోలు పట్టణ కాంగ్రెసు సంఘం కార్యవర్గంగా యీ దిగువ వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు: చెన్నాపురపు భాస్కరరావు. ఉపాధ్యక్షులు: షేక్ మీరా మొహిద్దీన్ కార్యదర్శులు. అనిశింగరాజు సత్యనారాయణ బొమ్మిరెడ్డి కృష్ణమూర్తి.

కోశాధికారి: భూపతివెంకట్రాజు.

కార్యవర్గ సభ్యులు:—రాంపల్లి రామారావు, ఎస్. ఎల్. ఎన్. రాజయోగి. ఉనికిలివెంకటేశ్వరరావు, ఎస్. వి.రెడ్డి, కల్లూరి సూర్యనారాయణ, రొబ్బా పాడు రంగారావు, డాక్టర్ ఆర్ ఎల్ అహ్మద్, తుమ్మలపల్లి సూర్యనారాయణమూర్తి మాగాపు సత్యంగారు తెలుపారు.

ధాన్యం కొనుగోలులో క్రమపద్ధతి

గుంటూరుజిల్లా బియ్యం మిల్లర్ల వివరణ

తెనాలి, నవంబరు 15: గుంటూరుజిల్లా రైసుమిల్లర్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశము నేడు నిడుమోలు కార్యాలయములో జరిగింది. సమావేశంలో ప్రభుత్వము ప్రకటించిన 1969 సంవత్సరపు బియ్యము సేకరణ విధానాన్ని చర్చించారు. ప్రస్తుతం అమలులోఉన్న సర్క్యులేటు రెవిన్యూలు, అందులోగాను ఇచ్చుకున్న శ్రీక్రేడు పర్మిట్ విషయం ముఖ్యంగా చర్చించారు. ఈ విషయం శుక్రవారం 30 తరువాత ఉండవచ్చును, ఈ నెల ఖరులో గడువున్న సాత బియ్యము నిల్వలను విడుదల చేయుట మంచిదని సభ్యులకు స్పష్టంచేశారు.

ప్రభుత్వం ప్రకటించిన 1969 సంవత్సరపు ధాన్యం బియ్యం సేకరణ విధానం విరోధ అమలుపెట్టు విషయం పలువురు సభ్యులు పలు అభిప్రాయములు వెలుబుచ్చారు. ధాన్యం కొనుగోలు విషయంలో క్రమ బద్ధం చాల అవసరమని మొత్తము సభ్యులు పర్యాలోచారు. గిట్టుబాటుధరలు చూచుకునేధాన్యమును కొనుగోలు చేయుట, ప్రభుత్వము బియ్యము సేకరించు విధానమున వాల ముఖ్యమనియు, వ్యాపారం సాఫీగా అనుకూలముగా యుండ గలదనియుకూడా అభిప్రాయపడ్డారు.

ధాన్యసేకరణ విషయంలో ప్రభుత్వం ప్రయోగం రంగంలోని బియ్యం మిల్లులవారిని సహకారరంగంలోని మిల్లులను సమదృష్టితో చూడాలని తీర్మానించారు.

ఇన్సిడెంటల్ చార్జీలు క్వింటాలుకు రూపాయన్నరకు పెంచవలసిందిగా కూడా కోరారు. బియ్యం డెలివరీకి ప్రభుత్వంవారు గోతాములు సప్లయి చేయాలన్నారు.

మండపేట జనసంఘ నూతన మండల సమితి

మండపేట, నవంబరు 15: మండపేట భారతీయ జనసంఘ సర్వ సభ్య సమావేశము శ్రీ కన్యకాపరమేశ్వరి వారి సత్రంలో జరిగింది. 5 స్థానిక సమితులు, ఒక మండల సమితిని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: డాక్టర్ కంటోపూడి వీర రాఘవ చౌధురి, ఉపాధ్యక్షులు: శ్రీ పున్నం రాజానెంకట్రావు, శ్రీ కా తృ కూరి సూర్యనారాయణ, కార్యదర్శి: శ్రీ అడపా అప్పారావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ భమిడిపేరయ్యశర్మ, శ్రీ మా చి న సత్తి రాజచౌదరి, కోశాధికారి: శ్రీ పల్లారి పెడసత్తిరాజు కార్యవర్గ సభ్యులు: శ్రీ వంక సత్యం, శ్రీ ముత్యాలరాజు, శ్రీ వాసంశెట్టి ముసలయ్య, శ్రీ చింతా బాపిరాజు, శ్రీ బట్ట విష్ణుసత్యం, శ్రీ ఏకుల సత్యనారాయణ శ్రీ పున్నంరాజు సుబ్బారావు, శ్రీ కాళ్ళ సుబ్బారావు, శ్రీ వాసంశెట్టి అప్పారావు, శ్రీ నాళం కామేశ్వరరావు, శ్రీ అల్లాడకాశి విశ్వనాథం, శ్రీ మేడెంటి వీరభద్రరావు.

సెకండరీ దశలో రెండవ భాషగా ఇంగ్లీషు బోధన

విద్యావేత్తలసభ సిఫారసు: బి.ఏ; ఎం.ఏ. లలో భారతీయ భాషా కోర్సులకు సూచన

హ్యాదిర్బాద్, నవంబరు 15: ఎస్సెస్సెల్సీలో ఐ.ఎ., ఐ. ఏ లలో ఇంగ్లీషు, ఆధునిక భారతీయ భాషల అధ్యయనం కోర్సులను ప్రవేశపెడితే అన్ని భాషా బోధనలో దేశం సమర్థవంతమైన దశకు చేరుకోగలదని దేశమంతటినుంచి వచ్చిన విద్యావేత్తలు, భాషా నిపుణులు అభిప్రాయపడ్డారు.

కేంద్ర విద్యాసంస్థల శాఖ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

విద్యావేత్త అయిన వక్త పుండే సాధనకు ప్రాధాన్యతనిస్తూ విదేశంలో, ప్రధానంగా ఇంగ్లండులో చదవడంలోనూ ఇంగ్లీషు దేశంలోను విద్యార్థులకు ఆయా భాషలలో స్వీకృతను కల్పించే లక్ష్యంతో సెకండరీ దశలో ఆధునిక భారతీయ భాషల బోధన జరగాలని సమావేశం అభిప్రాయపడింది. హిందీతో సహా భారతీయ భాషలను సెకండరీ దశ అంటూ కూడా కనీసం 400 గంటలసేపు ఇంగ్లీషుగా 600 గంటలసేపు బోధించవలసి వున్నదని సమావేశం పేర్కొన్నది.

ఇంగ్లీషు భాషలో విద్యార్థులకు సరి అయిన జ్ఞానాన్ని అందజేయడంకోసం సెకండరీ పాఠశాలల్లో రెండవ భాషగా ఇంగ్లీషును బోధించాలని, దీనివల్ల ఉన్నత విద్యకు వెళ్లేవారి అవసరాలు, సెకండరీ దశ తర్వాత ఉద్యోగాలకు వెళ్లే అవసరాలు తీరగలయని సమావేశం సూచించింది.

ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి, పాటశాలల్లో రెండవ భాషగా ఇంగ్లీషును బోధించడంకోసం ఉపాధ్యాయులకు పునశ్చరణ తరగతులను నడపడానికి హైదరాబాద్‌లోని ఆంగ్ల భాష కేంద్ర అధ్యయన సంస్థను మరింత పటిష్టం చేయాలని సమావేశం సిఫారసు చేసింది.

హిందీ విషయంలో ఆ భాషలో విద్యార్థి తగినంత ప్రావీణ్యాన్ని సంపాదించడానికి, పరిపాలన, వ్యాపారం, ఉన్నత విద్యలలో హిందీలో తన పరిజ్ఞానాన్ని అతడు పెంపొందించుకోవడానికి వీలుగా పాటశాలలో హిందీ భాషా బోధన జరగాలని సమావేశం కోరింది.

సెకండరీ దశలో కనీసం 400 బోధన పాటు హిందీబోధన జరగాలని సమావేశం సిఫారసు చేసింది. అయితే తమ విద్యా సంస్థల సమస్యలు అదుపుతప్పి ప్రతిరాష్ట్రం యిష్టంగా ఈ కాలపరిమితిని నిర్ణయించు కోవచ్చునని అన్నారు.

అప్పర్ ప్రయిమరీ దశ తర్వాత విద్యార్థులు కొన సాగించడంలను కోవారికి కూడా హిందీలో కొంత పరిజ్ఞానం లభించే విధంగా ఆ భాషా బోధన జరగాలని సమావేశం పేర్కొన్నది.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర విద్యాశాఖలో మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ సమావేశం చేసిన కొన్ని ముఖ్యమైన సిఫార్సులను అమలు పరచడంకోసం భాషా సంస్థలకు ఆర్థికసహాయంచేయాలని విజ్ఞప్తులు వచ్చినట్లయితే సానుభూతితో పరిశీలించగలమని హామీనం చేశారు.

తూర్పు గోదావరిజిల్లా వాక్స్‌బోర్డు సమావేశం

కాకినాడ, నవంబర్ 15: తూర్పుగోదావరి జిల్లా వాక్స్‌బోర్డు సమావేశం బవాజీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది. కాకినాడలోని వాక్స్‌లనుండి అనుమతి లేకుండా ఆక్రమించిన వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. స్టేట్‌బ్యాంకు, పెద్దాపురం ఆఫీసు మొదలయినవి వాక్స్ ఆస్తులలో ఉన్నట్లు పేర్కొన్నారు.

జిల్లాలోని వాక్స్ ఆస్తులను ఆక్రమించిన వారిపై కూడా కోర్టులో చర్యలు తీసుకోవాలన్నారు.

కాకినాడ పట్టణంలో ముస్లిం హాస్టలు ప్రారంభించాలని కూడా తీర్మానించారు.

రాజమండ్రి, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ, రాజోలు తదితర ప్రాంతాలనుంచి సభ్యులు సమావేశానికి హాజరయినారు.

హైదరాబాద్ టెలిఫోన్స్

33. 34, 35, 40, 41, 42, 54, 55, 56, 76, 77, 78 79 నెంబర్లలో ప్రారంభమగు టెలిఫోన్ బిల్లులు అందుకు సంబంధించిన వారి కందరకు పంపబడినవి. ఈ బిల్లులు అందకున్న యెడల 45678 టెలిఫోన్ నెంబరును పిలిచి, పై బిల్లులకు డూప్లికేటు కాపీలు పొంద గోరడమైనది. ఈ బిల్లుల తాలూకు మొత్తములు ఈ నెల 25 వ తేదీలోగా చెల్లించవలసియున్నది.

కాబట్టి అనవసరమైన యిబ్బందికి లోనుగాకుండా ఈ డబ్బును వెంటనే చెల్లించకోరడమైనది.

మేము మీకు సక్రమముగా సేవ చేయుటకు దయచేసి సహాయపడండి.

డిస్ట్రిక్టు మేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాద్ 33

కాటేరులో హరిజనులకు ఇళ్ళ స్థలాలు

రాజమండ్రి, నవంబరు 15: కాటేరు గ్రామంలో హరిజనులకు గృహనిర్మాణానికి సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ ఆరిగె రామస్వామి నూరు పట్టాలు పంచిపెట్టారు.

హరిజనుల ఆర్థిక పరిస్థితులు ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని శ్రీ రామస్వామి అన్నారు.

హరిజనుల స్థితి గతులను మెరుగుపరచడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడినవారికి కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుత మార్గాల అవలంబించవలసిందిగా హరిజనులకు శ్రీ రామస్వామి విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ ఈలిపాడపల్లి ప్రసంగించారు.

సాంఘిక సంక్షేమ డైరెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్య కూడా సభకు హాజరయినారు. (స్వ.వి.)

Bata DIP Walkmaster

రాటికీ, పోటీకీ నిల్చి ఎంతో సదుపాయంగా ఉంటాయి

డైరెక్ట్ ఇంజక్షన్ పద్ధతిని పై భాగాన్ని సోలుకు అతికించారు. జోళ్లు బాగా మన్నుతాయి. మేకులు లేవు. కుట్లులేవు. టిపిసి సోలింగుతో వూడిపోవడం, ఒదులు అవడం వుండదు. వాటర్‌ప్రూఫ్. బరువే వుండవు. మృదువుగా వుంటాయి. 6 నెలలు గ్యారంటీ. బాటా టిపిసి రాటికీ పోటికీ నిల్చి సదుపాయంగా వుండేలా చేసారు. ఆసలు మోడల్‌ను మామూలు పరిస్థితుల్లో తొడిగి చూచి తగిన మార్పులుచేసి మరీ తయారుచేయడానికి పంపుతారు. వీటితో నడుస్తుంటే హాయి, సదుపాయం తక్కిన జోళ్లలో వుండదు.

సైజ్ 31 - 34.95

సైజ్ 32 - 34.95

తాండూరు శిబిరాన్ని చెన్నారెడ్డి ప్రారంభించిన మాటే నిజం

సుప్రీంకోర్టులో సింఫ్యీ వాదన కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబరు 15: 1967 ఫిబ్రవరి 5వ తేదీన తాండూరులోని ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవం సమయంలో తాను అక్కడలేనని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పడం బట్టుకోలాని విషయమని డాక్టర్ ఎల్. ఎం. సింఫ్యీ నిన్న సుప్రీంకోర్టులో పేర్కొన్నారు.

తన ఎన్నికను కొట్టివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పు చెల్లనేరదని కేంద్ర మాజీ ఉక్కుశాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పెట్టిన దరఖాస్తుపై సుప్రీంకోర్టులో సాగుతున్న విచారణలో ప్రతివాది అయిన శ్రీ వందేమాతరం రామచంద్రరావు తరపున డాక్టర్ సింఫ్యీ వాదిస్తున్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి తరపున భారత మాజీ అటార్నీ—జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ చేసిన వాదనలకు డాక్టర్ సింఫ్యీ సమాధానమిస్తూ డాక్టర్ రెడ్డి తాండూరు ఉచిత వైద్య శిబిరానికి ప్రారంభోత్సవం చేయడమే కాకుండా ప్రిసిక్యూషన్ సాక్షులలో ముగ్గురు చెప్పినట్లుగా కొద్దిసేపు ప్రసంగం కూడా చేశారని అన్నారు.

అనారోగ్యములేనివారి సహాయార్థం తాను ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించానని ఎన్నికలలో తనకు వోట్లు వేయాలని డాక్టర్ రెడ్డి చెప్పినట్లు ఆయన తెలియజేశారు.

ఆయన యింకా యిలా వాదించారు. "మంత్రిగారి తాండూరు పర్యటనకు చేయవలసిన ఏర్పాట్లు గురించి పోలీసులు డైరీలో వ్రాయబడ్డాయి. వాటి ప్రకారం డాక్టర్ చెన్నారెడ్డి 1967 జనవరి 29, 30 తేదీలలోను ఫిబ్రవరి 2, 3, 4, 5 తేదీలలోను తాండూరులోనే వున్నారు. శ్రీ బిచ్చిరెడ్డి సాక్ష్యంప్రకారం శిబిరానికి ప్రారంభోత్సవం జరపడానికి డాక్టర్ రెడ్డి 1967 జనవరి 29వ తేదీన తాను ఆమోదం తెలిపిన మీదట డాక్టర్ రెడ్డి పేరుతో శిబిరం ప్రారంభోత్సవం అప్పీల పత్రికలను ఫిబ్రవరి 5 వ తేదీన, సహబూబ్‌నగర్‌లో కార్యక్రమం వుండినట్లయితే తన పేరుతో అప్పీల పత్రికలు అప్పీల పత్రాల ముద్రణను పంపిణీని ఆపు చేయించి వుండేవారు.

"శ్రీ బిచ్చిరెడ్డి తాండూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు. ఈ పంచాయతీ సమితి, ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ల సంఘం కలిసి శిబిరాన్ని నిర్వహించాయి. ఎన్నికల సమయంలో డాక్టర్ రెడ్డికి శ్రీ బిచ్చి రెడ్డి వట్ల అపారమైన విశ్వాసం వున్నది. ఖర్చుల లెక్కలను చూడడం, పర్యటన కార్యక్రమాలను నిర్వహించడం, ఈ కేసు వ్యవహారాన్ని పూర్తిగా నడపడం మొదలైన విషయాలలో శ్రీ బిచ్చిరెడ్డికి అధికారం యిచ్చారు. డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ బిచ్చిరెడ్డి సాక్ష్యాలవల్ల ఈ విషయాలు తేటతెల్లమవుతాయి. శ్రీ బిచ్చిరెడ్డి శిబిరాన్ని ఏర్పాటుచేసి దాని ఖర్చులు భరించినవ్యక్తి.

"శిబిరానికి ప్రారంభోత్సవం జరుగవలసి వున్న సమయంలో డాక్టర్ రెడ్డి ఆ ఉదయమే మహబూబ్ నగర్ వెళ్లిన విషయాన్ని గురించి తాండూరు పట్టణ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి ఏమీ చెప్పలేదు.

"శిబిరం గురించి ఫిబ్రవరి నాల్గవ తేదీన బషీరాబాద్‌లోనో లేదా ఫిబ్రవరి అయిదవ తేదీ ఉదయాన తెలిసిందని డాక్టర్ రెడ్డి చేసిన ప్రకటన నమ్మశక్యంకాకుండా వున్నది."

జస్టిస్ మిత్తర్ : కార్యక్రమాలు చాలా ఎక్కువగా వున్నప్పుడు శిబిరం గురించి తనకు ఖచ్చితంగా ఎప్పుడు తెలియజేయబడివున్నదో డాక్టర్ రెడ్డికి గుర్తు వుంటుందా ?

ప్రధాన న్యాయమూర్తి హిదయతుల్లా : ఆయనకు గుర్తు వున్నదంటే నాకు అనుమానమే.

డాక్టర్ సింఫ్యీ : కార్యక్రమాన్ని నిర్ణయించడంకోసం అన్ని ముఖ్య వ్యవహారాలలోను డాక్టర్ రెడ్డిని సంప్రతించడం జరిగింది.

"తాండూరులో వైద్య శిబిరం ప్రారంభోత్సవం జరగడానికి ముందే ఉదయం ఎనిమిది గంటలకు తాను తాండూరునుంచి బయల్దేరినట్లు 10—30, 11—30 మధ్య మహబూబ్‌నగర్ చేరినట్లు డాక్టర్ రెడ్డి తన సాక్ష్యంలో పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ తాండూరుకు 60 మైళ్ల దూరంలో వున్నది. మంత్రిగారి కారు 60 మైళ్లదూరం పోవడానికి మూడు గంటలు పట్టదు. తాండూరులో శిబిరాని ప్రారంభించడానికి, స్వల్పప్రసంగం చేయడానికి ఆ తర్వాత విజయం వెళ్లివుంటే మహబూబ్‌నగర్ వెళ్లడానికి అవకాశాలు ఎక్కువగా వున్నాయి. శ్రీ రెడ్డి మహబూబ్ నగర్ చేరుకున్నారనడానికి ఎలాంటి సాక్ష్యమూలేదు.'

ప్రధాన న్యాయమూర్తి : డాక్టర్‌రెడ్డి శిబిరానికి ప్రారంభోత్సవం చేశారా లేదా అనేది ఇక్కడ అనవసరం. మంత్రిగా ఆయన అలవడిన శిబిరాలను ప్రారంభించి వుండవచ్చు. శిబిరంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ రెడ్డి తరపున ప్రసంగం చేశారా లేదా అన్నది ఇక్కడి సమస్య.

తాండూరు ప్రజల్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సంజీవయ్య మొదలగు యితర సాక్ష్యుల ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సింఫ్యీ తిరస్కరించి వారి సాక్ష్యాలను తప్పుపట్టి, డాక్టర్ చెన్నారెడ్డి, ఆయన తరపు న్యాయవాది మధ్య జరిగిన సంభాషణ అంతా అబద్ధమని అన్నారు. డాక్టర్ మోహిసిన్ తప్పుడు సాక్ష్యం యిస్తున్నాడని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

డాక్టర్ సింఫ్యీ : డాక్టర్ మోహిసిన్ తప్పుడు సాక్ష్యం యిస్తున్నాడని ప్రధాన న్యాయమూర్తి అనడం సరికాదు. ఆయన తప్పుడు సాక్ష్యం యిస్తున్నాడని నేను అనలేదు. ఆయన సాక్ష్యం నమ్మశక్యంగా లేదని మాత్రమే అన్నాను. ఆయన సాక్ష్యం కోసం డాక్టర్ మోహిసిన్‌ను తిరిగి పిలిపించినప్పుడు డాక్టర్ రెడ్డి ఎలిబీ చూపించగలరని ఆయనకు తెలియదు.

డాక్టర్ సింఫ్యీ : డాక్టర్ మోహిసిన్ తెలివిగల సీనియర్ వైద్యుడు. డాక్టర్ చెన్నారెడ్డి ఆయనకు ఏమిటో ఆయన తెలుసుకోగలడు. ఆ అవసరానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే తనకుతానుగా చిక్కులను కొని తెచ్చుకోవడం కాగలదని ఆయన ముందుగానే వూహించగలరు.

జస్టిస్ మిత్తర్:—ఇది మరీ అతిగా పోవడమే. డాక్టర్ రెడ్డి మహబూబ్‌నగర్ వెళ్ళారని, ఆయన తాండూరులో లేరని 1967 డిశంబరు 22కువుర్వం ఏ సాక్షికి చెప్పడం జరుగలేదు కదా?

డాక్టర్ సింఫ్యీ:—వైద్య శిబిరంలో తన పోజరును డాక్టర్ రెడ్డి తిరస్కరించగలరని డాక్టర్ మోహిసిన్ ముందే భావించి అబద్ధం చెప్పి వుండాలి లేదా ఆయన అబద్ధం చెబితే డాక్టర్ రెడ్డి దానిని అనువుగా తీసుకొని వుండాలి.

ప్రధాన న్యాయమూర్తి:—డాక్టర్ మోహిసిన్ పై డాక్టర్ రెడ్డి పలుకుబడి అంతగా వున్నట్లయితే, ప్రతివాది ఆయన్ను క్రాస్ పరీక్షకు గురిచేసి, తనకు అనుకూలంగా సాక్ష్యాన్ని మలుచుకోవచ్చుకదా ?

డాక్టర్ మోహిసిన్ ఈ విషయం చెప్పడానికి సిద్ధపడలేదని తాను నిజం చెబితే, తన భావి ప్రమోషన్లకు దెబ్బతగుల గలదని ఆయన భయ పడ్డారని డాక్టర్ సింఫ్యీ పేర్కొన్నారు.

డాక్టర్ మోహిసిన్ సాక్ష్యం ఎదురు తిరిగిన వ్యక్తిగా ప్రకటించ వలసిందిగాజిల్లా న్యాయమూర్తికి దరఖాస్తు పెట్టడం జరిగిందని, అయితే డాక్టర్‌ను ఉభయ పక్షాలా క్రాస్ పరీక్ష చేయడానికి వ్యాయమూర్తి అనుమతించారని ఆయన తెలిపారు.

వైద్య శిబిరంలో ఏమి జరిగిందీ వివరిస్తూ, శిబిరంలో చికిత్స పొందుతున్నట్లు చెప్పబడుతున్న రోగులు శ్రీమతి సుందరీబాయ్, శ్రీ జి. నారాయణరావుల సాక్ష్యాన్ని ఆయన ఉటంకించారు.

ప్రధాన న్యాయమూర్తి:—శ్రీమతిసుందరీబాయ్ చెప్పినట్లు రోగులు కోసం పంపించడమనేది డాక్టర్ రెడ్డికి సంభవంకాని విషయం.

డాక్టర్ రెడ్డి ప్రజల శ్రేయోభిలాషి అని, అందుచేతనే ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని ప్రచారం జరిగిందని డాక్టర్ సింఫ్యీ అన్నారు. శ్రీ బిచ్చిరెడ్డి, మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ చిట్టి చంద్రశేఖర్‌లు ఇరువురూ ప్రచారం చేస్తూ పట్టణం అంతా తిరిగారని ఆయన అన్నారు. ఇది రికార్డులో వున్నదన్నారు.

డాక్టర్ రెడ్డి ప్రసంగం విషయానికి వస్తే, ముగ్గురు సాక్షులూ ఒకే రకంగా ఎలా చెప్పగలిగారని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు.

డాక్టర్ సింఫ్యీ సమాధానమిస్తూ, డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగం చాలా క్లుప్తంగా జరిగిందని, సాక్షులు సాక్ష్యాన్ని ప్రాంతీయ భాషలో యిచ్చారని అనువాదం పిటిషన్‌లో వ్రాసిన దానికి దగ్గరగా వుండవలసి వచ్చిందని అన్నారు. అంతే కాకుండా డాక్టర్ రెడ్డి ప్రసంగంలోని అంశాలను గురించి ప్రతివాది తరపున సాక్షులను క్రాస్ పరీక్ష చేయడం జరగలేదన్నారు.

వైద్య శిబిరం ప్రారంభోత్సవం సమయంలో బాహాటంగా డాక్టర్ చెన్నారెడ్డి వోటర్లను వోట్లు అడగడం అసహజంగా కన్పిస్తున్నదని, అదీ కాకుండా అలాంటి పని డాక్టర్ రెడ్డికి ఇబ్బందితో కూడిన వ్యవహారమని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

ఇందులో అసాధారణమైనదేమీ లేదని డాక్టర్ సింఫ్యీ అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్రేకాలు పెరిగిపోయి, అభ్యర్థులంతా ఏమీ తెలియదని, ఎలాగైనా విజయం సాధించాలనే దృష్టితో వుంటారని వోట్ల కోసం బాహాటంగా విజ్ఞప్తి చేయడం మామూలేనని శ్రీ సింఫ్యీ అన్నారు. అంతే కాకుండా వైద్యులు ఆరోగ్యకుల సందులు ఇవ్వడమే కాకుండా వారికి "వోటు—మాత్రలు" కూడా యిచ్చారని ఆయన చెప్పారు.

శ్రీ జి. నారాయణరావు వీటీ పీడ ఫిబ్రవరి అయిదవతేదీన డాక్టర్ మోహిసిన్ సంతకం చేసినందువల్ల శిబిరం నిర్వహించబడినదని దానికి దాఖలా కన్పిస్తోందని ఆయన అన్నారు.

డాక్టర్ గోపాలరెడ్డి కేసును గురించి ఆయన ప్రస్తావిస్తూ సుప్రీం కోర్టు ఆ కేసులో ఎలిబీ వాదాన్ని త్రోసివుచ్చిందని, ఆకేసులో ఎలిబీని నిరూపించడానికి సాక్ష్యం వున్నదని, ఈ కేసులో అలాంటిదేమీలేదని ఎలిబీని తిరస్కరించడానికి ఇది తగిన కేసు అని ఆయన అభిప్రాయపడ్డారు.

డాక్టర్ సింఫ్యీ శుక్రవారంనాడు కూడా తన వాదాన్ని కొనసాగిస్తారు.

బందరులో ఇటీవలి తుఫాను మూలంగా మునిగిపోయిన కప్పలదొడ్డి చేపల కాలనీ

నెహ్రూ ఆశయాల సాధనకు కృషి

యువకుల ప్రతిజ్ఞ : దేశంలో వాడవాడలా నెహ్రూ 79 వ జన్మదినోత్సవాలు

న్యూఢిల్లీ, నవంబరు 15: దేశంలోని వివిధ ప్రాంతాలలోను నిన్న జవహర్‌లాల్ నెహ్రూ 79 వ జన్మ దినోత్సవం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన పిల్లల దినోత్సవంలో నెహ్రూ ఆశయాల సాధనకు కృషి చేయడానికి పిల్లలు, యువకులు ప్రతిజ్ఞ తీసుకున్నారు.

రాజకీయ నేతలు, ఇతరులు నెహ్రూకు జోహార్లు అర్పిస్తూ, ఆయనను మేధావి, నవభారత నిర్మాత, గ్రంథకర్త అని శ్లాఘించారు.

పెద్దలు ఈ విధంగా ఆయనకు జోహార్లు అర్పించగా, పిల్లలు తమ ప్రియతమ చాచా జన్మదినాన్ని వేడుకలతో, సరదాగా గడిపారు. ప్రతిచోట పిల్లలు మంచి దుస్తులను ధరించి, నవ్వుతూ ఆటపాటలతో కాలం గడిపారు. వీరు నెహ్రూకు శ్రద్ధాంజలిఘటిస్తూ ఆయన ఆదర్శాలకు కృషిచేయగలమని ప్రతిజ్ఞ తీసుకున్నారు.

ఈ సందర్భంగా పిల్లలకోసం ప్రత్యేక సినిమాలను ప్రదర్శించారు.

నిన్న ఢిల్లీలో ఏర్పాటు చేసిన నెహ్రూ పార్కులో ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధి 79 మొక్కలను నాటారు.ఆ మొక్కల బాధ్యతను ఆమె పిల్లలకు అప్పగించారు.

బెంగుళూరు, పాట్నాలలో పిల్లల రైళ్లు నడిచాయి. తిరువేంద్రంలో పిల్లల క్లబ్‌ను ప్రారంభించారు.

ప్రతిచోట పిల్లలు తమకు తామే అనేక విధద కార్యక్రమాలను ఏర్పాటుచేసికొన్నారు.

అయితే ఈ సందర్భంలో కూడా కొంత మంది తీవ్ర విషయాలను మాట్లాడారు. నెహ్రూ సన్నిహితుడైన శ్రీ వి. కె. కృష్ణ మీనన్ మాట్లాడుతూ నేడు యువకులలో ఉత్తేజం కనిపించడం లేదన్నారు. ఆచార్య జె. బి. కృపలాని మాట్లాడుతూ, నెహ్రూ కనిన కలల ఫలితాలు ఏమిటి అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ ప్రసంగిస్తూ, ఈ దినాన మనం— ముఖ్యంగా కాంగ్రెస్‌వాదులు—తాము సాధించిన ఫలితాలను పునర్విమర్శ చేసికోవాలన్నారు.

ఢిల్లీలో నెహ్రూ ఉన్న "తీన్‌మూర్తి" భవనం వద్ద బాలురు, బాలికలు సమావేశమై "భారత యువకుల కోర్కెల పత్రాన్ని" శ్రీమతి ఇందిరాగాంధికి సమర్పించారు. తమకు విద్య, ఉద్యోగ సౌకర్యాలులేవని ఈ పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయాలు సమంజసమైనవేనని శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరిస్తూ, ఆర్థికాభివృద్ధికి పాటుపడే జాతీయోద్యమంలో యువకులు, యువకులు సైనికులు కావడంపై ఈ లక్ష్యాలను సాధించడం ఆధారపడి ఉంటుందన్నారు.

హెచ్చరికగా అణ్వస్త్ర ప్రేలుడు

బ్రస్సెల్స్, నవంబర్ 15 : యూరప్‌లో కమ్యూనిస్టులు దాడి జరిపినట్లయితే హెచ్చరికగా సముద్రంలోనికి అణ్వస్త్ర ప్రేలుడులను జరిపే పథకం గురించి అమెరికా, దాని మిత్ర రాజ్యాలు పరిశీలన జరుపుతున్నట్లు నిన్న వెల్లడించారు.

నాటో రాజ్యాల అణు భాగ సమావేశంలో బ్రిటిష్ రక్షణమంత్రి శ్రీ హీల్ ఈ ప్రతిపాదన చేశారని తెలుస్తున్నది. ఈ విభాగంలో ఫ్రాన్స్, ఐర్లెండు, లక్సెంబర్గ్‌తప్ప నాటో రాజ్యాలన్నీ సభ్యత్వం కలిగివున్నాయి.

బాలబాలికలు హాజరయ్యారు.

తిరువేంద్రంలో పిల్లల 'ప్రధాని'

తిరువేంద్రంలోని విశ్వవిద్యాలయ స్టేడియంలో పిల్లలు సభ జరిపారు.

పిల్లల "ప్రధాన మంత్రి" ఈ సభలో మాట్లాడారు. ఈ "ప్రధాని"ని జీపులో తీసుకువచ్చారు. ఈ సభకు ఆయనే అధ్యక్షత వహించారు. రాష్ట్ర మ్యూనిసిపల్ మంత్రి శ్రీ నంబూద్రిపాద్, పట్టణ మేయరు శ్రీ సి. నామదేవన్ "ప్రధాని"కి పూలమాలలు వేశారు.

అలహాబాద్‌లో

నెహ్రూ జన్మస్థలమైన అలహాబాదులో పిల్లల దినోత్సవం వైభవంగా జరిగింది. పిల్లలు ఆటలలోను, పాటలలోను పాల్గొన్నారు. విద్యాసంస్థలలో పిల్లలకు విటామిన్ యిలు పంచిపెట్టారు.

కొచిన్‌లో కేరళ సహకార మంత్రి శ్రీ పి. ఆర్. కురుప్ పన్నెండు పిల్లవస్త్రకాల సంఘటిని ఆవిష్కరించారు.

యువజనులకు చవాన్ సలహా

ఉత్తర కలకత్తాలో బి. సి. రాయ్ పిల్లల పార్కు శంకుస్థాపనోత్సవ సభలో దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న వివిధ క్లిష్ట సమస్యలను అధిగమించడానికి చేస్తున్న కృషిలో ప్రజలకు తోడ్పడానికి సేవా గుణాన్ని అలవరచుకోవలసిందని యువజనులకు సలహా ఇచ్చారు.

భారీవర్షంవల్ల శంకుస్థాపన చేయలేక పోయారు. సభకు అనేక మంది పిల్లలు

రంజీట్రోఫీ క్రికెట్ :

కేరళ జట్టుపై హైదరాబాద్ గెలుపు

ఇన్నింగ్స్ 187 పరుగులు అధికంతో

హైదరాబాద్, నవంబరు 15 : దక్షిణ మండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో హైదరాబాద్ జట్టు నేడు కేరళను ఇన్నింగ్స్, 187 పరుగులతో వోడించింది.

రెండు జట్ల మధ్య ఇక్కడి లాల్ బహదూర్ స్టేడియంలో మూడు రోజులుగా పోటీ జరుగుతోంది. ఆఖరు రోజయిన నేడు ఆట ప్రారంభమైన 45 నిముషాలలో హైదరాబాద్ విజయాన్ని చూరగొన్నది.

హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు నష్టానికి 423 పరుగులుతీసి డిక్లేర్ చేసింది.

కేరళ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 144 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 92 పరుగులు చేసింది.

కేరళ రెండవ ఇన్నింగ్స్ :—

టి. వి. ఎస్. మణి	1
జె. మోహన్	0
రాయ్‌చౌదరి	8
ఇ. పి. మల్లిక్,	39
సుదన్‌మోహన్,	15
శ్రీనివాస్	6 (అవుటుకాలేదు)
మహమ్మద్ ఇబ్రహీమ్,	3
జె. కె. మహేంద్ర,	4
అశోక్ శేఖర్,	5
ఎ. రామమూర్తి,	1
రవి అచ్చన్,	0
అదనం	10
మొత్తంపరుగులు	92

హాకీనుంచి ప్రిత్‌పాల్ సింగ్ నిష్క్రమణ

చండీఘర్, నవంబర్ 15 : మెక్సికో ఒలింపిక్ పోటీలో పాల్గొన్న భారత హాకీ జట్టు నాయకుడు ప్రీతిపాల్‌సింగ్ హాకీ పోటీలనుంచి నిష్క్రమించారు. ఇందుకు కారణాలను ఆయన పేర్కొనలేదు.

టెన్నిస్‌నుంచి కృష్ణన్ నిష్క్రమణ

టెన్నిస్ రంగంనుంచి తాను నిష్క్రమిస్తున్నట్లు భారత డేవిస్ కప్ టెన్నిస్ జట్టు నాయకుడు రామనాథన్ కృష్ణన్ మద్రాసులో ప్రకటించారు.

కుస్తీ పోటీలు

అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ కుస్తీ పోటీలు మరుత్సేరంలో నిన్న ప్రారంభమైనాయి. 26 జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి.

పాకిస్తాన్‌లో న్యూజిలెండ్ క్రికెట్ జట్టు పర్యటన

వచ్చే ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో న్యూజిలెండ్ క్రికెట్ జట్టు పాకిస్తాన్‌లో పర్యటించడానికి పాకిస్తాన్ క్రికెట్ కంట్రోలు బోర్డు అనుమతించింది.

—:o:—

మద్రాసు టెలిఫోను ఛార్జీలపై రిట్

హైకోర్టులో అనుకూలంగా తీర్పు

మద్రాసు, నవంబరు 15 : 1966 జనవరి, 16 నుంచీ పెంచబడిన టెలిఫోను రేట్లు చెల్లదని ఒక రిట్టును టెలిఫోను డిస్ట్రిక్టు మేనేజరు మద్రాసు హైకోర్టులో రిట్ పిటీషను పెట్టి కేసు గెలిచాడు.

రిట్ పిటీషనును ఆమోదిస్తూ 1966 జనవరి 16నుంచీ, అమల్లోకి వచ్చిన టెలిఫోను గ్రాహకుల కొత్త రేట్లను అమలు చేయవద్దని మద్రాసు టెలిఫోను జనరల్ మేనేజరుకు హైకోర్టు ఆదేశం ఇచ్చింది.

ప్రతి అదనపు పిలుపు (ఎక్స్‌ట్రాకాల్)కు అదనంగా 5 పైసలు చార్జీ, మరి కొన్ని ఇతర ఛార్జీల పెంపుదల హేతుబద్ధంకానివి అన్యాయమైనవనీ, యదేచ్ఛగా ఖరీదీ విధించబడినవనీ, న్యాయమూర్తి శ్రీ టి. వెంకటాద్రి పేర్కొన్నారు.

డిపార్టుమెంటు అండజేసే సర్వీసులకు, విధించే ఛార్జీలకు పొంతన వుండాలని కూడా న్యాయమూర్తి చెప్పారు. రేట్లు సహేతుకంగా వుండి అందించే సర్వీసుకు అయ్యే ఖర్చును మామూలుగా మించకూడదని అన్నారు.

జుల్‌ఫికర్ ఆలీ భుట్టోపై అధికార దుర్వినియోగం కేసు

విచారణకు ప్రత్యేక జడ్జీ నియామకం

మరికొందరు ప్రతిపక్ష సభ్యుల అరెస్టు

న్యూఢిల్లీ, నవంబరు 15: పాక్ రక్షణ చట్టంక్రింద మాజీ విదేశాంగ మంత్రిని అరెస్టుచేసి ఆయనపై అయూబ్ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు కేసు పెట్టింది. శ్రీ భుట్టోతోపాటు మరో 15 మంది ప్రతిపక్ష నాయకులను కూడా పాకిస్తాన్ అరెస్టు చేసిన సంగతి విదితమే.

వీరిపై లాహోర్ పోలీసులు ఆరోపణ పత్రాలు దాఖలు చేస్తూ 'దగానుపార్జితీ'ని ఆరోపించారు.

శ్రీ భుట్టో అయూబ్‌ఖాన్ మంత్రివర్గంలో వుంటూ ప్రభుత్వ ట్రాక్టరులను లడ్డెకు యిచ్చి ప్రభుత్వానికి 2 లక్షల రూపాయలు నష్టాన్ని తెచ్చిపెట్టాడని ఆరోపించబడింది. అంతేగాక శ్రీ భుట్టోవద్ద పని చేసిన మేనేజరుపైన, సేవకులపైనా, సూపరింటెండింగ్ యింజనీరు పైనా కూడా కేసులు పెట్టారు.

ఈ కేసు సుక్కూర్‌లో ఒక ప్రత్యేక జడ్జి ముందుకు తెస్తారు.

ఇది యిలా వుండగా పాకిస్తాన్ ప్రభుత్వం నుంచి ముగ్గురు అతివాద నాయకులను అరెస్టు చేసింది. వీరిని హైదరాబాద్ (పాకిస్తాన్)లో నిర్బంధించింది.

భుట్టో ప్రభృతులుపై అధికారికంగా వారెంట్‌సు జారీ చేస్తూ వారి నిర్బంధం నిరవధికమని పేర్కొనటం జరిగింది. హైదరాబాదులో అరెస్టు అయినవారు కూడా అవామీ పార్టీకి చెందినవారే.

భుట్టో అరెస్టుపై నిరసనలు

లాహోర్‌లో 50 మందిలాయర్‌లు పూర్తి గింపుగా సాగి భుట్టో అరెస్టుకు నిరసన తెలిపారు. కరాచీలో ప్రతిపక్ష నాయకులంతా నిరసన ప్రకటనలు జారీ చేశారు.

శ్రీ భుట్టో నిన్నటి నుంచి మియాన్‌వాలీ జైలులో వున్నారు.

భుట్టో భార్య చేతోర్టులో దావా

శ్రీ భుట్టో అరెస్టును సవాల్‌చేస్తూ శ్రీమతి భుట్టోబేగమ్‌సుప్రీం హైకోర్టులో "రిట్" వేశారు.

నేడే దీనిపై యిరువురు జడ్జీలు విచారణ జరిపి, సబబైనదనుకుంటే ప్రభుత్వానికి సంజాయిషీ తాఖీదులు జారీచేయగల అవకాశాలు వున్నాయి.

7 పాకిస్తాన్ నగరాలలో భుట్టో, అబ్దుల్ వాలీఖాన్‌ల అరెస్టులపై నిరసన సభలు జరిగాయని ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

ముగ్గురు పాక్ సైనికుల వధ

న్యూఢిల్లీ, నవంబరు 15 : పశ్చిమపాకిస్తాన్ ప్రాంతంలోని సర్దరియాబ్ వద్ద పశ్చిమ పాకిస్తానీ సైనికులకు మధ్య సంభవించిన సంఘర్షణలలో ముగ్గురు పాకిస్తానీ సైనికులు మరణించారనీ, ఇద్దరు గాయపడ్డారనీ కాబూల్ రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

టిబెట్‌లో 1000 మంది చైనా సైనికుల, అధికారుల హతం

టిబెటన్ల దాడుల ఫలితం

తైపే, నవంబర్ 15 : తిరుగుబాటు దారులయిన టిబెటన్లు ఈ ఏడాది జూన్, ఆగస్టు నెలలమధ్య వేయిమందికి పైగా కమ్యూనిస్టు సైనికులను, అధికారులను హతమార్చినట్లు ఉపదారివర్గాల ద్వారా ఇక్కడకు తెలియవచ్చింది.

కమ్యూనిస్టు చైనాదుంచి రహస్యంగా వచ్చిన ఒక వార్తను ఈ వర్గాలు ఉటంకించాయి. అయితే టిబెటన్లు ఎన్నిసార్లు ఎంత మందిని మరణించారో వెల్లడిచేశాలేదు.

సుమారు వేల మందికి పైగా టిబెటన్లు జూన్‌నెలారంభంలో దక్షిణ టిబెట్‌లోని ప్రభుత్వ, కమ్యూనిస్టు పార్టీ సంస్థలపై దాడి జరిపి 200 మంది అధికారులను చంపి వేశారు. అదే సమయంలో కమ్యూనిస్టు వ్యతిరేక టిబెటన్లు టిబెట్—నేపాల్ సరిహద్దులో నీన్గాసా వద్ద దాడి జరిపి 300 మంది కమ్యూనిస్టు సైనికులను హతమార్చారు.

ఆగస్టులో వేయిమంది రైతులు సెటాంగ్ ప్రాంతంలో చైనా సైనికులపై అనేక దాడులు జరిపి 200 మంది సైనికులను చంపి 36 రైఫిళ్లు, 75 తేలికపాటి బాంబులను 3000 రవుండ్ల మందుగుండును వశపరచుకున్నారు. నీన్గాసా దాడిలో 15000 సత్తుపిండి, ఆహారధాన్యాలు ఉప్పు మొదలయినవాటిని స్వాధీనం చేసుకున్నారు.

ఎదురుదాడికి చాంగ్‌కైషేక్ పథకం

చైనాపై ఎదురు దాడులకు అధ్యక్షుడు చాంగ్‌కైషేక్ అతి ముఖ్యమైన పథకాలను సిద్ధంచేసి పెట్టారని తైవాన్ రక్షణ మంత్రి చాంగ్‌చింగ్‌కో పేర్కొన్నారు.

చైనా సరిహద్దులో కమ్యూనిస్టు వ్యతిరేక వెబ్బలను బలపరచడానికి కూడా అధ్యక్షుడు పథకాలు సిద్ధంచేశారు.

విజయవాడ, నవంబరు 15 : శ్రీ విజయదుర్గ సంగీత విద్వత్ సభ (విజయవాడ) ఆధ్వర్యాన సత్యనారాయణపురంలోని శ్రీ నల్లా గోపాలకృష్ణయ్య భవనంలో 17 వ తేదీ సాయంత్రం 6—15 గంటలకు శ్రీ నూకల చినసత్యనారాయణ గాత్ర కచేరి జరుగుతుంది. శ్రీ అన్నవరపు రామస్వామి పిడేలు, శ్రీ దండమూరి రామమోహనరావు మృదంగం వాయిస్తారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Prabha Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad Phone : Vijayawada 5667 & 5226